# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజుల దాసు

తెలంగాణ శనివారం, 03 - మే - 2025 సంపుటి : 16 సంచిక : 270 పేజీలు 08 వెల : 6/-


## అమరావతికి సహకరిస్తాం

## ఏపీ కనెక్టివిటీకి కొత్త అధ్యాయం మొదలు

- అమరావతి ఒక నగరం కాదు.. ఒక శక్తి అని ప్రధాని నరేంద్ర మోడీ



టైమ్స్ ఆఫ్ వార్త - అమరావతి:

అమరావతి ఒక నగరం కాదు.. ఒక శక్తి అని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. స్వర్ణాంధ్రప్రదేశ్‌కు ఇది శుభ సంకేతమని చెప్పారు. వికసిత్ భారత్‌కు ఏపీ గ్రోత్ ఇంజిన్‌గా ఎదగాలని ప్రధాని ఆకాం క్షించారు. అమరావతి నిర్మాణానికి పూర్తిస్థాయిలో సహకరిస్తామన్న ప్రధాని.. రాష్ట్రంలో కనెక్టివిటీకి కొత్త అధ్యాయం మొదలవుతుందని వ్యాఖ్యానించారు. అమరావతి పున్ణనిర్మాణ పనులకు శంకుస్థాపన లు, ప్రారంభోత్సవాలు చేసిన అనంతరం ప్రధాని మోడీ ప్రసంగి ంచారు. తన ప్రసంగాన్ని తెలుగులో మొదలు పెట్టిన ఆయన.. "దుర్గాభవానీ కొలువైన ఈ పుణ్య భూమిలో మిమ్మల్ని కలవడం ఆనందంగా ఉంది" అన్నారు. తన ప్రసంగం మధ్యమధ్యలో తెలుగులో మాట్లాడుతూ ఆకట్టుకున్నారు.

### చంద్రబాబును మించిన నేత దేశంలో లేరు..

"టెక్నాలజీ నాతో మొదలైనట్టు చంద్రబాబు ప్రశంసించారు. నేను కేంద్రంలో కొట్టకుపోయింది. సూరారం, బెంగుళూరు, అంబటిపల్లి ఇతర వరిధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం పూర్తిగా తడిసి ముద్దైంది. గణపురం మండలంలో కరెంటు పోల్స్ నేలకొరిగాయి. సీతారాంపురం గ్రామంలో మంచినీటి కష్టాలు ఏర్పడటంతో శు క్రవారం బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు వైనాల వెంకటేష్ ఆధ్వర్యంలో బీసీ కాలనీలో జనరేటర్ సహాయంతో బోరు చేయాలి. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివ ృద్ధి చెందు తున్న దేశంగా భారత్ నిలిచింది. ఏపీలో రైలు, రోడ్డు ప్రాజెక్టులకు కేంద్రం రూ.వేల కోట్ల సాయం చేస్తోంది. ఇప్పుడు నేను పుణ్యభూమి అమరావతిపై నిలబడి ఉన్నప్పుడు నాకు కనబడుతున్నది ఒక్క నగరం మాత్రమే కాదు.. ఒక స్వప్నం సాకారాం కాబోతోందనే భావన కలుగుతోంది. దాదాపు రూ.60వేల కోట్ల విలువైన ప్రాజెక్టు లకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశా. ఇవి కేవలం కాంక్రీటు నిర్మాణాలు కాదు.. ఏపీ ప్రగతి, ఆశలు, వికసిత్ భారత్ ఆశయాలకు బలమైన పునాదులు. వీరభద్ర స్వామి, అమరలింగేశ్వరస్వామి, తిరుపతి వెంకటే శ్వరస్వామికి పాదాలకు నమస్కరిస్తూ ఏపీ ప్రజలకు హ ృదయపూర్వక శుభాకాంక్షలు. చంద్రబాబు, పవన్‌కు ప్రత్యేక క తజ్ఞతలు చెబుతున్నా" అన్నారు."ఇంద్రలోకం

## సమైక్యంగా ఉగ్రదాడికి జవాబు

- కులగణనలో తెలంగాణను మోడల్‌గా తీసుకోండి
- కేంద్రాన్ని డిమాండ్ చేస్తూ సీడబ్ల్యూసీ ఏకగ్రీవ తీర్మానం
- హాజరైన అగ్రనేతలు ఖర్గే, సోనియా, రాహుల్, ప్రియాంక, తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్ సీఎంలు రేవంత్, సుఖ్వీందర్ సింగ్
- మూడు అంశాలపై తీర్మానాలు
- కులగణనపై సీఎం రేవంత్‌రెడ్డి ప్రజెంటేషన్
- సీడబ్ల్యూసీ అభినందనలు



న్యూఢిల్లీ : ఇక్కడ ఎఐసిసి కార్యాలయంలో జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ భేటీ తరువాత కీలక తీర్మానం వెలువరించింది. పహల్గాం ఉ గ్రదాడి దేశ భద్రత సమైక్యత సమగ్రతలపై జరిగిన దాడిగా స్పం దించింది. దేశ ఐక్యత జాతీయ దకృథం , కలిసికట్టుతనం ఇతివృత్తంగా అంతా కలిసి స్పందించాల్సి ఉందని పార్టీ తీర్మానంలో పిలుపు నిచ్చారు. దాడి జరిగి రోజులు అవుతున్నాయి. గాయం మిగిలి ఉంది. ఇప్పటికీ కేంద్రం నుంచి ఎటువంటి నిర్దిష్ట చర్య కానీ సంబంధిత సంకేతాలు కానీ వెలువడలేదు. కేంద్రం వెంటనే అంతర్జాతీయ స్థాయిలో స్పందించి పాకిస్థాన్‌ను ఏకాకిని చేయాల్సి ఉంది. జరిగిన దాడి పట్ల జాతి యావత్తూ జవాబుదారిని , ఎందుకిలా జరిగిందనే జవాబును, తక్షణ న్యాయాన్ని కోరుతోందని తీర్మానంలో తెలిపారు. 26 మంది పౌరుల ప్రాణాలు గాలిలో కలిసిపొయ్యాయి. పర్యాటకుల భద్రతకు సవాలు ఏర్పడింది. దేశవ్యాప్తంగా చేపట్టబోయే కులగణనలో తెలంగాణను కేంద్ర ప్రభుత్వం మోడల్‌గా తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ(సీడబ్ల్యూసీ) ఏకగ్రీవ తీర్మానం చేసింది. శుక్రవారం నాడిక్కడ అక్బర్ రోడ్‌లోని ఏఐసీసీ ఓల్డ్ ఆఫీస్‌లో పార్టీ చీఫ్ మల్లికార్జున ఖర్గే నేతృత్వంలో సీడబ్ల్యూసీ భేటీ జరిగింది. ఈ సమావేశంలో అగ్రనేతలు సోనియా, రాహుల్, ప్రియాంక గాంధీలతో పాటు ఏఐసీసీ శాశ్వత, ప్రత్యేక ఆహ్వానితులు హాజరయ్యారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, హిమాచల్ ప్రదేశ్ సీఎం సుఖ్వీందర్ సింగ్, తెలంగాణ నుంచి సీడబ్ల్యూసీలో సభ్యులుగా ఉన్న మంత్రి దామోదర రాజనర్సింహ, మాజీ ఎమ్మెల్యే వంశీ చందర్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ నుంచి ఎన్. రఘువీరారెడ్డి

## భూభారతికి త్వరలో సాఫ్ట్‌వేర్



- పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో రెవెన్యూ వ్యవస్థ నాశనం
- 70శాతం ప్రజలకు భూభారతి ఉపయోగపడినా సక్సెస్ అయినట్లే
- మీడియాతో చిట్‌చాట్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో రెవెన్యూ వ్యవస్థను తన దగ్గర పెట్టుకొని కెసిఆర్ సర్వనాశనం చేశారని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కెసిఆర్ పాలనలో మంత్రులకు పవర్ లేదని, స్వేచ్ఛగా సమీక్ష చేసుకునే పరిస్థితి ఉండేది కాదని ఆ యన గుర్తుచేశారు. పదేళ్ల పాటు ఒక్క మంత్రిని కూడా సరిగా పనిచేయనీయ లే దని ఆయన ఆరోపించారు. సచివాలయంలో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విలేకరులతో చిట్‌చాట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ భారతి వల్ల 70 శాతం ప్రజలకు ఉపయోగం జరిగినా తాము సక్సెస్ అయినట్లే అని ఆయన చెప్పారు. భూ భారతిలో కొత్త సాఫ్ట్‌వేర్ రాబోతోందని ఆయన ప్రకటించారు. ఇందిరమ్మ ఇళ్లలో అవినీతి జరగదని, జరగనివ్వనని ఆయన హామీ ఇచ్చారు. త్వరలోనే రాష్ట్రంలో సర్వేయర్ల కోసం నోటిఫికేషన్ విడుదల చేస్తామని ఆయన తెలిపారు. జూన్‌లో సర్వే మ్యాప్ పైలెట్ ప్రాజెక్టు ద్వారా రిజిస్ట్రేషన్లు చేస్తామని ఆయన వెల్లడించారు. సర్వేయర్ల కోసం 6 వేలు దరఖాస్తులు వచ్చాయని వాటిని భర్తీ చేయబోతున్నామని ఆయన పేర్కొన్నారు. ప్రైవేటు సర్వేయర్లతో భూముల సర్వే నిర్వహిస్తామని, ప్రభుత్వ పర్యవేక్షణ సైతం ఉంటుందని ఆయన చెప్పారు.

## కాళేశ్వరమే రేపటి తెలంగాణ జీవధార

- కేసీఆర్‌కు పేరొస్తదనే ప్రాజెక్టును బలిపెడుతున్నరు
- రాజకీయ లబ్ధి కోసమే సీఎం రేవంత్ దుష్ప్రచారం
- ప్రాజెక్టును పునరుద్ధరించాలి :మాజీ మంత్రి హరీశ్



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ముఖ్యమంత్రిగా కేసీఆర్ నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు రేపటి తెలంగాణ జీవధార అని మాజీ మంత్రి హరీశ్‌రావు స్పష్టంచేశారు. ఆ ప్రాజెక్టుపై సీఎం రేవంత్‌రెడ్డి చేస్తున్న ప్రచారమంతా పచ్చి అబద్ధమని మండిపడ్డారు. రాజకీయ లబ్ధికోసమే ప్రాజెక్టుపై దుష్ప్రచారం చేస్తున్నారని, రైతాంగం ప్రయోజనాలను బలిపెడుతున్నారని ధ్వజమెత్తారు. ఇకనైనా ప్రాజెక్టును పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ సాగునీటిరంగ నిపుణులు శ్రీధర్‌రావు దేశ్‌పాండే రచించిన 'కాళేశ్వరం ప్రాజెక్టు : ప్రశ్నలు-విమర్శలు -వక్రీకరణలు-వివరణలు' 'సాగునీటి రంగంలో తెలంగాణ పదేండ్ల ప్రస్థానం' పుస్తకాల ఆవిష్కరణ కార్యక్రమం శుక్రవారం సాయంత్రం నాంపల్లి తెలుగు యూనివర్సిటీలో కొనసాగింది. తెలంగాణ వికాస సమితి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ అధ్యక్షత వహించగా, మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డితో కలిసి మాజీ మంత్రి హరీశ్‌రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై జరుగుతున్న వక్రీకరణలను, ఏడాదిన్నర పాలనలో కాంగ్రెస్ పార్టీ సాగునీటి రంగాన్ని దెబ్బతీసిన విధానాలను ఈ సందర్భంగా హరీశ్‌రావు తీవ్రంగా ఎండగట్టారు. కేసీఆర్ నేతృత్వంలోని పదేండ్ల బీఆర్ఎస్ పాలనంలో తెలంగాణ సాగునీటి విజయ ప్రస్థానాన్ని గుర్తుచేశారు. కమిషన్లు, కమిటీల పేరిట ప్రభుత్వం ముప్పేట దాడిచేస్తున్న ఈ సమయంలో కాళేశ్వరం ప్రాజెక్టుపై వాస్తవాలను, తెలంగాణకు ప్రాజెక్టు ఎంత అవసరమో వివరిస్తూ పుస్తకాలను తీసుకొచ్చిన రచయిత శ్రీధర్‌రావును దేశ్‌పాండేను అభినందించారు. తెలంగాణపై ఆయన మమకారం, ప్రేమ.. తెచ్చుకున్న తెలంగాణలో నీళ్లు పారాలన్న తండ్లాటకు ఈ పుస్తకాలే నిదర్శమని కొనియాడారు.

కేసీఆర్‌పై రాజకీయ కక్ష : కాళేశ్వరం నిలబడితే, ఆ మంచి పనిని కొనసాగిస్తే కేసీఆర్ చరిత్ర పుటల్లో నిలిచిపోతారనే సీఎం రేవంత్‌రెడ్డి రాజకీయ కక్ష పెంచుకున్నారని హరీశ్‌రావు విమర్శించారు. రైతుల ప్రయోజనాలను, రాష్ట్ర ప్రయోజనాలను బలిపెట్టి రేవంత్‌రెడ్డి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. తాగునీటి రంగంలో కేసీఆర్ వందేండ్ల ముందుకు ఆలోచించి నిర్ణయాలు తీసుకున్నారని, అందుకు కాళేశ్వరమే నిదర్శమని వివరించారు. నాడు తట్ట మట్టి తీయకుండా రూ.వేల కోట్లను దోచుకున్న కాంగ్రెస్సే నేడు అవినీతి అంటూ మాట్లాడుతున్నదని నిప్పులు చెరిగారు. తన పుట్టినరోజు నాడు కూడా మహారాష్ట్రకు వెళ్లి తెలంగాణ ప్రయోజనాలను, అవసరాలను వివరించి ప్రాజెక్ట్ నిర్మాణానికి సహకరించాలని కేసీఆర్ విజ్ఞప్తి చేశారని గుర్తుచేశారు. సీడబ్ల్యూసీ సూచనలు, విశ్రాంత ఇంజినీర్ల నివేదికలు ఇలా అన్నివిధాలుగా ఆలోచించి తుమ్మిడిహట్టి నుంచి ప్రాజెక్టును మేడిగడ్డను మార్చారని తెలిపారు. తుమ్మిడిహెట్టి వద్ద బరాజ్ కడితే గ్రావిటీ ద్వారా నీరు వచ్చేవని మాట్లాడటం అవివేకమని, అక్కడ కూడా ఎల్లంపల్లి వరకు లిఫ్ట్ ద్వారానే వస్తాయని తెలిపారు. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు ఆయకట్టు 16 లక్షలు మాత్రమేనని, నీటినిల్వ సామర్థ్యం 16 టీఎంసీలేనని, కాళేశ్వరం ప్రాజెక్టుతో 37 లక్షల ఎకరాలకు నీరందనున్నదని, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని 141 టీఎంసీల నీటిని నిలువ చేసే రిజర్వాయర్లను కేసీఆర్ కట్టారని వివరించారు.

## తీర్పు కోసం వత్తిడి చేయొద్దు..

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

గూపు-1 నియామకాలపై హైకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. వచ్చే జూన్ 11వ తేదీ వరకు గ్రూపు-1 నియామకాలపై స్టే కొనసాగిస్తున్నట్లు పేర్కొంది. తదుపరి విచారణ జూన్ 11వ తేదీకి వాయిదా వేసింది. కాగా, గ్రూపు-1 పరీక్ష ల్లో అవక తవకలు జరిగాయని ఆరోపిస్తూ పలువురు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. 19 మంది ప్రభుత్వ ఉద్యోగులు, ఒక నిరుద్యో గ అభ్యర్థి పరీక్షల్లో అక్రమాలు జరిగాయని పేర్కొం టూ రిట్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై వి చారణ జరిపిన హైకోర్టు నియా మకాలపై స్టే విధిం చింది. తుది తీర్పు వెలువడే వరకు నియామక పత్రా లు ఇవ్వకూడదని స్పష్టం చేసింది. శుక్రవారం పిటిషనర్ల తరపున న్యాయ వాది రచనారెడ్డి, టిజి పిఎస్‌సి తరపున న్యాయవాది రాజశేఖర్ తమ వాదనలు వినిపించారు. రీకౌంటింగ్‌లో ఓ అభ్యర్థికి 60 మార్కులు తగ్గాయని రచనారెడ్డి కోర్టుకు తెల పడంతో ఆ అభ్యర్థి జవాబు పత్రాలు కోర్టుకు సమర్పించాలని న్యాయమూర్తి ఆదేశించారు. తదుపరి విచారణలో సమర్పి స్తామని టిజిపిఎస్‌సి తరపు న్యాయవాది రాజశేఖర్ కోర్టుకు తెలిపారు. వెకేషన్‌లోగా స్టేపై నిర్ణయం తీసుకోవాలని డివిజన్ బెంచ్ చెప్పిందని టిజిపి ఎస్‌సి కోర్టుకు వెల్లడిం చింది. కాగా, విచారణను వేగంగా ముగించలేమని జస్టిస్ నామవరపు రాజేశ్వరరరావు పేర్కొన్నారు. వేలాది మందికి సంబంధించిన విషయం గనుక తొందరపడొద్దని, వెంటనే తీర్పు




కావాలని ఒత్తిడి చేయొద్దని టిజిపిఎస్‌సికి సూచించారు. అనం తరం విచారణను జూన్ 11కు వాయిదా వేశారు. గ్రూప్1 పిటీషన్‌పై విచారణను జూన్ 11వ తేదీన చేపట్టి తర్వాత తీర్పు చెప్పనుంది. అప్పటి వరకూ స్టే కొనసాగ నుండటంతో నియామకాలు నిలిచిపోయాయి. గ్రూప్1 నియామకాలపై స్టేను ఎత్తివేయాలని టిజిపిఎస్‌సి హైకోర్టును ఆశ్రయించింది. అయితే ఈ పిటీషన్‌పై సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ పిటీషన్ వేయడంతో హైకోర్టులో తిరిగి స్టేను కొనసాగించాలని నిర్ణయించింది. మూల్యాంకనం సరిగా చేయలేదని, పరీక్ష కేంద్రాల కేటాయింపులో నిబంధనలు అనుసరించలేదని కొందరు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించ డంతో డివిజనల్ బెంచ్ స్టే విధించింది.

## తెలంగాణ బ్రాండ్ ఇమేజ్ పెంచేలా మిస్ వరల్డ్ పోటీలు

- తెలంగాణ రైజింగ్‌కు ఊతం
- హైదరాబాద్‌లో మే 7 నుంచి 31 వరకు ఈ పోటీలు
- సీఎం ఆదేశాలతో ఇప్పటికే విస్తృత ఏర్పాట్లు పూర్తి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

మే 10 నుంచి 31 వరకు హైదరాబాద్ వేదికగా జరగనున్న 72వ మిస్‌వరల్డ్ 2025 పోటీలను తెలంగాణ ప్రత్యేకతలను ప్రపంచానికి తెలిపేలా, అంతర్జాతీయంగా తెలంగాణకు బ్రాండ్ ఇమేజ్ పెంచేలా అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీ కార్యాచరణను సిద్ధం చేసింది. ఈ పోటీలను సువర్ణ అవకాశంగా మలుచుకొని పెద్దఎత్తున పెట్టుబడులు రాష్ట్రానికి ఆకర్షించేలా ప్రయత్నాలు చేస్తుంది. "ప్రపంచం కళ్లన్నీ తెలంగాణ వైపే!" అనే స్లోగన్‌తో ఈ ఈవెంట్ రాష్ట్ర చరిత్రలో మైలురాయిగా నిలవనుంది. ఈ నెల 2 నుంచి 8వ తేదీ మధ్య మిస్ వరల్డ్ పోటీల కంటెస్టెంట్లు హైదరాబాద్‌కు రానున్నారు. సుమారు 120 దేశాల నుంచి వారు ఈ మెగా ఈవెంట్‌లో పాల్గొ నన్నున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ సంస్కృతి, చరిత్ర, పర్యాటక ఆకర్షణలు, మెడికల్, సేఫ్టీ టూరిజం, తెలంగాణ గ్రోత్ స్టోరీ, ఇతర ప్రత్యేకతలు ప్రపంచానికి పరిచయం చేయడానికి ప్రత్యేక థీమ్స్, టూరిస్ట్ సర్క్యూట్లు రూపొందించారు.

టైమ్స్ ఆఫ్ వార్త
since: 2007
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



## ఇస్కాన్ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజనం...

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



బోధన్ పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయంలో ఇస్కాన్ ఆధ్వర్యంలో శుక్రవారం అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో చేతుల మీదుగా ప్రారంభించారు. రిజిస్ట్రేషన్ ల కోసం వచ్చే వారి సౌకర్యార్థం ఇస్కాన్ ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తహసిల్దార్ విట్టల్ తెలిపారు. వేసవికాలం సందర్భంగా రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వచ్చే వారు ఇబ్బందులు ఇబ్బందులు పడకుండా మధ్యాహ్న భోజనాన్ని ఏర్పాటు చేశారు. ప్రతిరోజు మధ్యాహ్నం ఉచిత భోజన కార్యక్రమన్ని ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఇస్కాన్ ప్రతినిధులు అశోక్ ఆత్మ నిత్యాయుదాస్, కేశవ ప్రభు యాదవ్ ప్రభు, నర్సింలు ప్రభు, రాధిక కృష్ణ ప్రభు పాల్గొన్నారు.

## ఈవీఎం గోడౌన్ ను సందర్శించిన కలెక్టర్

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ కలెక్టరేట్



జిల్లా కేంద్రంలోని వినాయకనగర్ లో గల ఈవీఎం గోడౌన్ ను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శుక్రవారం సందర్శించారు. సాధారణ పరిశీలనలో భాగంగా క్షేత్రస్థాయి సందర్శన జరిపారు. ఈవీఎం గోడౌన్ కు వేసిన సీళ్లను, పోలీసు బందోబస్తు తీరును పరిశీలించారు. ఈవీఎం ల భద్రత విషయంలో అప్రమత్తంగా ఉంటూ, అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు పవన్, విజయేందర్ తదితరులు ఉన్నారు.

## స్మశానవాటిక నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ధన్పాల్

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ



కంటేశ్వర్ లో పుర పరిపాలన, పట్టణ అభివృద్ధి శాఖ నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్మించనున్న కంటేశ్వర్ సార్వజనిక్ స్మశాన వాటిక నిర్మాణం పనులకు నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ గుప్త శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు 19వ డివిజన్ కంటేశ్వర్ సార్వజనిక్ స్మశాన వాటికలో వెయిటింగ్ హాల్, బర్నింగ్ ప్లాట్ఫారం, ప్రహరీ గోడల నిర్మాణానికి 14వ ఆర్థిక సంఘం ద్వారా రూ. 27 లక్షల వ్యాయంతో పనులు ప్రారంభానికి శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. స్మశాన వాటిక నిర్మాణ పనులు నాణ్యతతో త్వరతగతిన పూర్తి చేయ్యాలనీ కాంట్రాక్టర్ కు సూచించారు. స్మశాన వాటిక అభివృద్ధికి తోడ్పడతా అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈ ఈ మురళి, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు నాగోళ్ళ లక్ష్మి నారాయణ, తాజ మాజీ కార్పొరేటర్ న్యాలం రాజు, డివిజన్ నాయకులు నాగోళ్ళ రవి, చంద్ర మౌళి, ప్రభాకర్ రెడ్డి, జగదీశ్వర్, గుండు రవి, సాయి ప్రవీణ్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత అంబలి పంపిణీ కార్యక్రమం చాలా సంతోషాన్నిస్తుంది

**నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త**

టైమ్స్ ఆఫ్ వార్త- నిజామాబాద్ సిటీ



వేసవి తాపంలో చలువకు ప్రజల కోసం ఉచితంగా అంబలి పంపిణీ అందిస్తున్న ఈ కార్యక్రమం ఎంతో సంతోషాన్నిస్తుందని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. ధన్పాల్ లక్ష్మి బాయి, విట్టల్ గుప్తా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత అంబలి పంపిణి కేంద్రాన్ని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వేసవి కాలం సందర్భంగా ధన్పాల్ లక్ష్మి బాయి, విట్టల్ గుప్తా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉచిత అంబలి పంపిణి కార్యక్రమం గత పది సంవత్సరాల నుంచి నిర్వహిస్తున్నామన్నారు. ఈ అంబలి పంపిణీ కార్యక్రమాన్ని గత కొన్ని సంవత్సరాల నుంచి మా ట్రస్టు ద్వారా నిర్వహించడం మాకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమం వేసవి కాలం ముగిసే వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని పార్షి రమేష్ (లలిత రైస్ హౌస్) వారి ప్రాంగణంలో నిర్వహిస్తున్నందుకు గాను వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. సమాజంలో ప్రతి ఒక్కరూ వారికి తోచిన విధంగా సమాజ సేవలో పాలుపంచుకోవాలని ఆకాంక్షిచారు. ఈ కార్యక్రమంలో పి ఎల్ ఎం ఎస్ పెట్రోల్ బంక్ అధినేత దిగంబర్ పవర్, తాజా మాజీ కార్పొరేటర్ సుధా, నగర ప్రముఖులు పున్నయ్య, సదాశివ, రామ స్వామి, బీజేపీ మండల అధ్యక్షుడు తారక్ వేణు, శిలా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# 5 నుంచి 28 జిల్లాలలోని ఒక్కో మండలంలో రెవెన్యూ సదస్సులు

- 20వ తేదీ లోపు సదస్సులు పూర్తయ్యేలా ప్రణాళిక
- ఇందిరమ్మ ఇండ్లు 600 చదరపు అడుగులకు మించొద్దు
- నీట్ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు
- జిల్లా కలెక్టర్లతో వీ.సీలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ జిల్లా ప్రతినిధి





సమగ్ర అధ్యయనం జరిపిన మీదట రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం క్షేత్రస్థాయిలో పకడ్బందీగా అమలయ్యేలా చూడాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కలెక్టర్లకు సూచించారు. రాష్ట్ర సచివాలయం నుంచి శుక్రవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావుతో కలిసి మంత్రి పొంగులేటి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా భూ భారతి, ఇందిరమ్మ ఇళ్లు, నీట్ పరీక్ష ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ లు, పోలీస్ కమిషనర్లు, ఎస్పీలతో సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.., ఏప్రిల్ 17వ తేదీ నుంచి 30 వరకు రాష్ట్రంలోని నాలుగు మండలాల్లో నిర్వహించిన మాదిరిగానే ఈ నెల 5 నుంచి 20వ తేదీ వరకు 28 జిల్లాల్లోని 28 మండలాల్లో పైలట్ ప్రాతిపదికన రెవెన్యూ సదస్సులను నిర్వహించాలని సూచించారు. తహసీల్దార్ల నేతృత్వంలో ప్రతి మండలానికి రెండు బృందాలను నియమించాలని, ప్రతీ బృందంలో తహసీల్దార్, సర్వేయర్, డేటా ఎంట్రీ ఆపరేటర్ తప్పనిసరిగా ఉండేలా చూడాలని, ఉదయం నుంచి సాయంత్రం వరకు ఈ బృందాలు నిర్దేశిత గ్రామంలోనే ఉంటూ భూ సమస్యలపై ప్రజలు, రైతుల నుంచి అర్జీలు స్వీకరించాలన్నారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను ఈ నెల 31 వరకు పరిష్కరించాలని, పరిష్కారం కాని వాటికి ఎందుకు పరిష్కరించడం లేదనే విషయాన్ని లిఖిత పూర్వకంగా తెలియజేస్తూ దరఖాస్తును తిరస్కరించాలని తెలిపారు. ప్రభుత్వ భూముల వివరాలను ఎప్పటికప్పుడు రికార్డులలో నమోదు చేయాలని, అసైన్డ్ ల్యాండ్‌లకు సంబంధించి పొజిషన్ మీద ఉండి పట్టా లేనివారు, పట్టా ఉండి పొజిషన్ మీద లేనివారి వివరాలను సేకరించాలని సూచించారు. కబ్జాలకు, అన్యాక్రాంతానికి గురైన ప్రభుత్వ భూలను సైతం గుర్తించి తిరిగి స్వాధీనం చేసుకుని పక్కాగా వాటి వివరాలను రికార్డులలో పొందుపర్చాలని ఆదేశించారు. కాగా, భూభారతి నూతన చట్టంపై రాష్ట్రంలో 605 మండలాలకు గాను ఇప్పటివరకు 590 మండలాల్లో అవగాహన సదస్సులను నిర్వహించడం జరిగిందని, 85,527 మంది పౌరులు, 1,62,577 మంది రైతులు అవగాహన సదస్సులలో పాల్గొన్నారని మంత్రి వివరించారు.

### 3,500 ఇండ్లకు లబ్దిదారుల ఎంపిక ప్రక్రియను వేగవంతం చేయాలి

ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా ఒక్కో నియోజకవర్గానికి కేటాయించిన 3,500 ఇండ్లకు గాను లబ్దిదారుల ఎంపిక ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కలెక్టర్లకు సూచించారు. అర్హులైన లబ్దిదారులను ఎంపిక చేసిన వెంటనే ఏ రోజుకు ఆ రోజు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రులకు జాబితాను పంపి వారి ఆమోదం తీసుకోవాలని, ప్రతి నియోజకవర్గంలోని పట్టణ ప్రాంతంలో కనీసం 500 ఇండ్లను కేటాయించి లబ్దిదారులను ఎంపిక చేయాలని సూచించారు. అనర్హులని తేలితే ఇండ్ల నిర్మాణం మధ్యలో ఉన్నాకూడా రద్దు చేస్తామన్నారు. లబ్ధిదారుల చెక్ లిస్ట్ ను మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓ లు తమ అధీనంలో జాగ్రత్తగా భద్రపర్చాలన్నారు. ఇంటి నిర్మాణ దశలను బట్టి తక్షణమే లబ్ధిదారుల ఖాతాలలోకి ఇందిరమ్మ ఇళ్ల పథకం డబ్బులను జమ చేయాలని సూచించారు.

### నీట్ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

4న మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరగనున్న నీట్ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని మంత్రి పొంగులేటి అధికారులకు సూచించారు. ఈ ఏడాది రాష్ట్రం నుంచి 72,572 మంది విద్యార్థులు నీట్ పరీక్షకు హాజరవుతున్నారని, ఇందుకోసం 24 జిల్లాలలో 190 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కలెక్టర్ఈ సందర్భంగా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ.. జిల్లాలో 3398 మంది పరీక్షకు హాజరు కానున్నారని తెలిపారు. స్ట్రాంగ్ రూమ్ ల నుంచి ప్రశ్న పత్రాలు, పరీక్ష సామాగ్రిని పకడ్బందీ పోలీస్ బందోబస్తు మధ్య తరలింపు, పరీక్షా కేంద్రాలలో తాగునీరు, ఏ.ఎన్.ఎం బృందాలను అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు. అన్ని పరీక్ష కేంద్రాలను క్షేత్రస్థాయిలో సందర్శించి అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సిఐటియు పోరాట ఫలితమే అంగన్వాడీలకు వేసవి సెలవులు

**సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్**

**రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు**

టైమ్స్ ఆఫ్ వార్త-నిజామాబాద్ సిటీ



సిఐటియు పోరాట ఫలితంగానే అంగన్వాడీ కేంద్రాలకు వేసవి సెలవులు ప్రకటించారని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్ అన్నారు. సిఐటియు జిల్లా కార్యాలయం అంగన్వాడీ టీచర్లు, మినీ టీచర్లు, ఆయాలు వేసవి సెలవులను ప్రకటించినందుకు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఏ. రమేష్ బాబు మాట్లాడుతూ గత నెల 30న ఐసిడిఎస్ డైరెక్టర్ ఆఫీసులో డైరెక్టర్ కాంతి వేస్లీ సంబంధిత అధికారులు అంగన్వాడీ యూనియన్లతో జాయింట్ మీటింగ్ నిర్వహించారన్నారు. ఈ సమావేశానికి సిఐటియు యూనియన్ నుంచి రాష్ట్ర అధ్యక్షురాలు కే. సునీత, ప్రధాన కార్యదర్శి పి. జయలక్ష్మి, ఉపాధ్యక్షురాలు కే. సమ్మక్క పాల్గొన్నారు. ఈ సమావేశంలో డైరెక్టర్ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలకు మే నెలంతా సెలవులు ఇస్తున్నామని తెలియజేశారన్నారు. ఇతర సేవలు అందించటం కోసం అంగన్వాడి ఉద్యోగులందరూ కృషి చేయాలని అన్నారు. ఈ నిర్ణయం వెలువడిన అనంతరం రాష్ట్ర ప్రభుత్వానికి సిఐటియు తరఫున కృతజ్ఞతలు తెలియజేశామని తెలిపారు. సిఐటియు సంఘం ఆధ్వర్యంలో మే నెలంతా సెలవులు ఇవ్వాలని నిరంతరం అనేక పోరాటాలు నిర్వహించామన్నారు. మార్చ్ 4న ప్రజావాణి ముట్టడి, మార్చి 17,18 తేదీల్లో 48 గంటల ధర్నా, ఏప్రిల్ 24న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా, ఏప్రిల్ 29న ములుగు జిల్లాలో మంత్రి క్యాంపు ఆఫీసు ముందు సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించామన్నారు. ఈ ధర్నా ఫలితంగానే ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం జాయింట్ మీటింగ్ నిర్వహించి మే నెలంతా సెలవులు ఇస్తూ నిర్ణయం తీసుకుందన్నారు. ఇది సీఐటీయూ పోరాట ఫలితం అని చెప్పారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వానికి కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఐసిడిఎస్ 50 సంవత్సరాల చరిత్రలో ఈ ప్రభుత్వం ఆధ్వర్యంలో మే నెలంతా సెలవులు నిర్ణయం చేసినందుకు చాలా సంతోషాన్ని వ్యక్తం చేశారు. రిటర్మెంట్ అయిన అంగన్వాడి టీచర్లకు, ఆయాలకు రిటర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలన్నారు. మినీ టీచర్లకు బకాయి వేతనాలను వెంటనే చెల్లించాలన్నారు. ఎన్నికల కంటే ముందు ఇచ్చిన హామీలను కనీస వేతనాలు ఉద్యోగ భద్రత ఈఎస్ఐపీఎఫ్ సౌకర్యం వారసత్వాన్ని కొనసాగించాలన్నారు. ఇదే స్ఫూర్తితో పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తులో మరిన్ని సమరశీల పోరాటాలకు అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ మినీ టీచర్స్ అందరు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ జిల్లా కార్యదర్శి స్వర్ణ, వాణి, సునీత, జరీనా, సందీప, సరిత, లలిత, అనీష్, సరస్వతి, స్రవంతి, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులను గౌరవించడం నేర్చుకోవాలి

**ఫ్రీ సమ్మర్ క్యాంప్ ముంగింపులో జిల్లా ప్రధాన న్యాయమూర్తి భరత లక్ష్మి**

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ జిల్లా ప్రతినిధి




ప్రతి ఒక్కరూ తమ కన్న తల్లిదండ్రులను గౌరవించడం నేర్చుకోవాలని నిజామాబాద్ జిల్లా జడ్జి జి.వి.ఎన్. భరత లక్ష్మి సూచించారు. నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య ఆద్వర్యంలో ఏప్రిల్ 25 నుంచి ఈనెల 2 వరకు ముబారక్ నగర్ లోని ఆర్ బి వి ఆర్ ఆర్ స్కూల్ లో ఫ్రీ పోలీస్ సమ్మర్ క్యాంప్ నిర్వహించారు. ఈ మేరకు శుక్రవారం ఫ్రీ సమ్మర్ క్యాంప్ ముగింపు కార్యక్రమం నిర్వహించగా ముఖ్య అతిధులుగా నిజామాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.వి.ఎన్. భరత లక్ష్మీ, నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, ప్రొబేషనర్ ఐ.పి.యస్ సాయి కిరణ్ హజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి మాట్లాడుతూ తల్లి దండ్రులు చెప్పిన మాటలను విని వాటిని అలవాటు చేసుకున్నప్పుడు ఇతరులతో ఎలా మాట్లాడాలో మంచి మెలకులు నేర్చుకోగలిగిన వారము అవుతామన్నారు. విద్యార్థినీలు చదువుకునే సమయంలో ఎక్కువగా ఈవ్ టీజింగ్ ఇబ్బందులు ఉంటాయన్నారు. అందుకోసం మనం ఏం చేయాలి.. ఆ పరిస్థితులను ఎలా ఎదుర్కోవాలి.. అనే విషయాలను ఈ సమ్మర్ క్యాంప్ లో నేర్చుకోవడం చాలా గొప్ప విషయం అన్నారు. భవిష్యత్తులో కెరీర్ బిల్డప్ చేసుకోవాలని, క్యారెక్టర్ బిల్డప్ చేసుకోవాలని తెలిపారు. అయితే ఇందులో కెరీర్ బిల్డప్ కంటే క్యారెక్టర్ బిల్డప్ జీవిత కాలం ఉపయోగపడుతుందన్నారు. కొన్ని కార్యక్రమాల ద్వారా ఇలాంటి సమ్మర్ క్యాంప్ ద్వారా ఎన్నో ఉపయోగాలు ఉంటాయని, అందులో మనం మంచి నేర్చుకొని ముందుకు సాగాలన్నారు. అయితే ఈ రోజులలో సెల్ఫోనుకు ప్రతి ఒక్కరూ బానిస అవుతున్నారని, సెల్ఫోన్ వదిలివేయాలని, సెల్ఫోన్లను ఎంత దూరం పెడితే మనకు అంత మంచిదని తెలిపారు. సెల్ఫోన్ ఉపయోగం వల్ల మంచి, చెడు రెండు ఉంటాయన్నారు. మంచి కంటే చెడు ఎక్కువగా ప్రభావితం అవుతున్నందున ఎంత తక్కువ ఉపయోగిస్తే అంత మంచిదన్నారు. పర్సనల్, ప్రైవసీ రెండు ఉంటాయని, పర్సనల్ ఎంత ముఖ్యమో ప్రైవసీ కూడా అంతే ముఖ్యమన్నారు. రోజు వారీగా మనం నేర్చుకున్నది ఇతరులకు తెలపడం ద్వారా మంచి భవిష్యత్తులో స్థిరపడతారని తెలిపారు. ఇలాంటి సమ్మర్ క్యాంప్ లు పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం శుభ పరిణామని అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రొబేషనర్ ఐ.పి.యస్. సాయి కిరణ్ నిజామాబాద్ సౌత్ రూరల్ సి.ఐ సురేష్ కుమార్, రిటైర్డ్ ఇన్స్ట్రక్టర్ కిషన్, తైక్వాండో ట్రెయినర్ కె. మనోజ్ కుమార్, జె.సి.ఐ సభ్యులు జే. విజయానంద్, ఆర్.బి.వి.ఆర్.ఆర్ సొసైటి సభ్యులు మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సద్గురు సోమలింగ శివాచార్య మహారాజ్ (108)బిచ్కుంద మఠం (బోర్లంసంస్థాన్ ) వారి ఆశీర్వాదాలు తీసుకున్న

**మాజీ శాసనసభ్యులు, బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డి.......**

టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:



బాన్సువాడ డివిజన్ పరిధిలోని బిచ్కుంద మండలం హజ్గుల్ లో దామరంచ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కీర్తిశేషులు సయ్యద్ ఇగ్బాల్ కుమారుని వివాహ కార్యక్రమానికి వస్తుండగా బిచ్కుంద మార్గమధ్యంలో అయ్యప్ప గుడి వద్ద శ్రీ సద్గురు సోమలింగ శివాచార్య మహారాజ్ఏనుగు రవీందర్ రెడ్డి బిచ్కుంద దాటి వస్తున్నాడని తెలుసుకొని రవీందర్ రెడ్డి ని కలిషి వారిని ఆశీర్వదించడం జరిగింది. తధానంతరం ఏనుగు రవీందర్ రెడ్డి శ్రీ సద్గురు సోమలింగ శివాచార్య మారాజు ని ఘనంగా(పట్టుశాలువాతో )సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీ సద్గురు సోమలింగ శివాచార్యమహారాజుమాట్లాడుతూ బిచ్కుందమతానికి రావాల్సిందిగా ఆహ్వానించారు. స్వయంభు బోర్ల0ఆది బసవేశ్వర ఆలయాన్ని సందర్శించాలని కోరారు. రవీందర్ రెడ్డి స్పందిస్తూ తప్ప కుండా బిచ్కుంద మఠాన్ని బోర్ల స్వయంభు ఆది బసవేశ్వర ఆలయాన్ని త్వరలోనే సందర్శిస్తానని అప్ప తో తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాన్సువాడ మార్కెట్ కమిటీ చైర్మన్ మంత్రి అంజవ్వగణేష్ , కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు పెద్ద పట్లోలదేవేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కమ్మరి నర్సింలు, పోతురాజు లింగం, మాజీ వార్డ్ మెంబర్ ఎర్రోళ్ల సాయిలు, సయ్యద్ మంజూరు (మైనార్టీ యూత్ లీడర్ )ఇబ్రహీంపేట్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బండి పెద్ద సాయిలు, బాన్సువాడనియోజకవర్గ కార్యకర్తలు, తదితరులు, పాల్గొనడం జరిగింది.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శనివారం,
03-05-2025


# కార్మికుల హక్కులు, చట్టాలపై దాడికి వ్యతిరేకంగా ఐక్య పోరాటాలు చేయాలి

### సీపీఐ (ఎం - ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




కార్మికుల హక్కులు, చట్టాలపై దాడికి వ్యతిరేకంగా ఐక్య పోరాటాలు చేయాలని సీపీఐ (ఎం - ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య పిలుపునిచ్చారు. ఐ ఎఫ్ టి యు ఆద్వర్యంలో అంతర్జాతీయ శ్రామికుల దినోత్సవం మే డే బహిరంగ సభ ను నగరంలోని కోటగల్లిలో గల భగత్ సింగ్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేశారు. ఈ సభకు ముఖ్య అతిది గా విచ్చేసిన సీపీఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య మాట్లాడుతూ కార్మికుల హక్కులు, చట్టాల మీద దాడి వ్యతిరేకంగా ఐక్య ఉద్యమాలకు కార్మిక శక్తి ఏకం కావాల్సిన అవసరం ఉందని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికవర్గ హక్కులను, కార్మిక సంఘాలను లేకుం డా చేయాలనే కుట్రలో బాగంగానే 4 లేబర్ కోడ్ లను తీసు కువస్తుందన్నారు. కేవలం పెద్ద పెద్ద జాతీయ, అంతర్జాతీయ ప్రైవేట్ కార్పోరేట్ కంపెనీలకు మేలు చేయడానికే కార్మిక వర్గానికి హక్కులు లేకుండా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెట్టుబడిదారీ విధానానికి అనుకూలంగా ఈ దేశ పాలక వర్గాలు పని చేస్తూ దేశంలో కార్మికచట్టాలు, కార్మిక సంఘాలు లేని దేశంగా మార్చేసి దేశ ప్రజలను పెట్టుబడి దారులకు బానిసలుగా మార్చేందుకు బిజెపి ప్రభుత్వం కార్మిక వర్గం మీద దాడి చేస్తుందని విమర్శించారు. ఏఐ టెక్నాలజీ, ఉత్పాదక శక్తి పెరుగుతున్న కాలంలో తక్కువ పనిగంటలు ఎక్కువ వేతనాలు ఉండాలి కానీ ఎక్కువ పని గంటలు, తక్కువగా వేతనాలు ఇవ్వలని కుట్ర జరుగుతుందన్నారు. దేశంలో 80 కోట్ల మంది ప్రభుత్వం సబ్సిడీ ఇచ్చే రేషన్ బియ్యం తింటున్నారంటే దేశ పరిస్థితి అర్థం చేసుకోవాలని, విద్య వైద్యం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉచితంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికుల హక్కులు సంక్షేమం కోసం మే డే స్పూర్తితో ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ సభలో మరో వక్త జిల్లా అధ్యక్షుడు బి. భూమన్న బీజేపీ ప్రభుత్వం హిం దూ కార్మికులను, రైతులను పట్టించుకోవటం లేదనీ, కార్మికు ల హక్కులను కాల రాస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నగర కార్యదర్శి నీలం సాయిబాబా, నాయకులు జేపీ గంగాధర్, యం. శివకుమార్, మల్లికార్జున్ తదితరులు మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పరుచూరి శ్రీధర్, నాయకులు మచ్చ మోహన్, మల్లేష్, రాజు, ప్రజాసంఘాల నాయకులు సాయిరెడ్డి, సత్యం, రమేష్, జన్నారపు రాజేశ్వర్, ఆకుల అరుణ, భారతి, గోపాల్, లక్ష్మి, సంజన, మనోజ్, నిఖిల్, కార్మికులు పాల్గొన్నారు.

# సిఎస్ రామకృష్ణ రావును కలిసిన టిఎన్జీవోస్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

తెలంగాణ చీఫ్ సెక్రటరీగా పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా నూతన సీ ఎస్ రామకృష్ణా రావు ను సచివాలయంలో టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో ఎంప్లాయిస్ జేఏసీ రాష్ట్ర చైర్మన్, టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్, టిఎన్జీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హుస్సేని (ముజీబ్) అధ్యక్షతన, మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యోగుల పెండింగ్ బిల్లులు, ఇతర సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా పక్షాన ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్, టిఎన్జీవో జిల్లా అధ్యక్షుడు నాశెట్టి సుమన్ కుమార్, జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్, టిఎన్జీవో రాష్ట్ర కార్యదర్శి పోల శ్రీనివాస్, ఆర్మూర్ యూనిట్ అధ్యక్షుడు శశికాంత్ రెడ్డి హాజరై పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# బోధన్ లో కాటన్ సెర్చ్..

### నేరాల నియంత్రణ కొరకే... ఏసీపీ శ్రీనివాస్...

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



కమ్యూనిటీ కాంటాక్ట్ లో భాగంగా బోధన్ పట్టణం బసవతారక నగర్ కాలనీలో శుక్రవారం కాటన్ సెర్చ్ నిర్వహించారు.తెల్లవారు జాము నుండి కాలనీలో ఇంటింటికి తిరిగి వివరాలు సేకరించారు.సరైన ధ్రువపత్రాలు లేని 110 ద్విచక్ర వాహనాలు,10 ఆటోలు,ఒక కారు,45 లిక్కర్ బాటిళ్లను సీజ్ చేశారు.నేరాల నియంత్రణకై కమ్యూనిటీ కాంటాక్ట్ నిర్వహిస్తున్నట్లు ఏసీపీ శ్రీనివాస్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సీఐలు వెంకటనారాయణ,విజయ్ బాబు,చందర్ రాథోడ్,ఎస్సైలు హాబీబ్,కళ్యాణి,వంశీ కృష్ణ,ఏఎస్సై చిరంజీవి పాల్గొన్నారు.

# ఎంపీఎల్ ప్రారంభం

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్




మాక్లూర్ మండల మామిడిపల్లి గ్రామంలో ఎంపిఎల్ (మామిడిపల్లి ప్రీమియర్ లీగ్) క్రికెట్ పోటీలు ప్రారంభమయ్యాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ఎంపిఎల్ అధ్యక్షులు భూపతి రాజేశ్వర్, ఏనుగంటి గంగాధర్ గౌడ్ హాజరై ప్రారంభించారు.ఈ కార్యక్రమం లో మామడిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ చింత మల్లారెడ్డి, విడిసి అధ్యక్షులు డిసి గంగాధర్, క్యాషియర్ ప్రదీప్,, రెవన్యు అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు భూపతిప్రభు, భూపతిరవి, భూపతిరాజు, గొప్పుల చిరంజీవి, కటకం శివకుమార్, మాధారి గంగాధర్, తలారీ బంటి, డాక్టర్ చిరంజీవి, పుణ్యరాజు, నక్కల నవీన్, గొల్లభూమయ్య, ఏనుగండి సందీప్ గౌడ్, అసిఫ్, కూన సాగర్, క్రీడాకారులు పాల్గొన్నారు.

# విద్యార్థినికి సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్



పదవితరగతి 2025 పబ్లిక్ పరీక్షల్లో మొదటి ర్యాంక్ సాధించిన విద్యార్థిని ఘనంగా సన్మానిం చారు. మాక్లూర్ మండల చిన్నపూర్ జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల విద్యార్థిని రాయల స్నేహిత, ఇటీవల వెలుబడిన పరీక్షాఫలితాల్లో 545 మార్కులతో పాఠశాల మొదటి ర్యాంక్ సాధించింది. ఈ సందర్భంగశుక్రవారం మాక్లూర్ మండల మాజీ ఎంపీటీసీలసంఘం అధ్యక్షులు, ఎంపీటీసీ ఎం. సత్యనారాయణ జ్ఞాపికను అందించి,షాలువాతో మరియు పూలబోకేతో ఘనంగా సన్మా నించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ, ఇలానే పైచదులు చదివి అన్నిటిలో నూ మొదటి ర్యాంక్ సాధించి, మంచి ఉన్నతయిలో ఉద్యోగం సాధించి, నలుగురికి సహాయం చేస్తూ, గ్రామానికి, తలితండ్రులకు, చదువు చెప్పిన గురువులకు, మంచి పేరు తేవాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపధ్యాయులు, ఉపాధ్యాయ బృందం,విడిసి ఛైర్మెన్ రవి, బొల్లి మారుతి, గంగోని వినోద్, విద్యార్థిని తల్లి తండ్రులు, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో శివనామస్మరణ చేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



బోధన్ మండలంలోని కల్దుర్కి గ్రామంలో 8వ అఖండ శివనామ సప్త ముగింపు కార్యక్రమంలో సెట్ బ్రహ్మ విరుపాక్ష శివాచర్య స్వామి పాల్గొని భక్తులకు శివనామ స్మరణ విశిష్టత గురించి వివరించారు.ప్రతి ఒక్కరు భగవంతుడి నామ స్మరణ చేయాలని సూచించారు. శివనామ సప్త లో పాల్గొన్న భక్తులకొరకు హంగర్గ లలిత నాగనద్ కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ప్రకాష్ పటేల్,పెద్దలు హనుమంతరావు, లచ్చప్ప,ఆలయ కమిటీ, విలేజ్ కమిటీ సభ్యులు, మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫెయిల్ అయిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు

### జిల్లా స్పెషల్ ఆఫీసర్ ఒడ్డెన్న

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

2024 – 25 విద్యా సంవత్సరం మార్చి నెలలో జరిగిన ఇంటర్ వార్షిక పరీక్షలలో ఫెయిల్ అయిన విద్యార్థులకు ప్రణాళికను రూపొందించి ప్రత్యేక తరగతులను నిర్వహించాలని ఇంటర్ బోర్డు ప్రత్యేక అధికారి ఒడ్డేన్న అన్నారు. రాష్ట్ర ఇంటర్ కమిషనర్ హైదరాబాద్ ఇంటర్ విద్య అధికారి ఒడ్డెన్న ను జిల్లా ప్రత్యేక అధికారిగా నియమించారు. కమీషనర్ ఆదేశం మేరకు శుక్రవారం నిజామాబాద్ జిల్లా ఇంటర్ విద్య అధికారి కార్యాలయంలో నిర్వహించిన సమావేశం లో నిజామాబాద్ ఇంటర్ విద్యా అధికారి రవికుమార్ జిల్లాలోని అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఒడ్డెన్న మాట్లాడుతూ మే 20వ తేదీ వరకు జరగబోయే ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలకు 15 రోజుల ప్రత్యేక ప్రణాళికను రూపొందించి, ఫెయిల్ అయిన ప్రతి విద్యార్థి పాస్ కావడానికి అవసరమైన విషయ పరిజ్ఞానాన్ని బోధిస్తూ వారు అందరూ 100% పాస్ అయ్యే విధంగా తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. ప్రత్యక్ష తరగతులు లేదా ఆన్ లైన్ తరగతులు నిర్వహించాల్సి ఉంటుందని తెలియజేశారు. ఒక సబ్జెక్టు, రెండు సబ్జెక్టులు, మూడు సబ్జెక్టులలో ఫెయిల్ అయిన విద్యార్థుల జాబితాలను రూపొందించి ప్రత్యేకంగా వారందరికి సమాచారం అందజేసి ప్రత్యేక తరగతులను నిర్వహించాలని అన్నారు. కమిషనర్ ఆదేశాల మేరకు ప్రతి కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థుల హాజరు తరగతుల నిర్వహణపై సమీక్ష నిర్వహించి నివేదికలు అందజేయడం జరుగుతుందని తెలియజేశారు.

### ప్రిన్సిపాల్ లు ప్రత్యేక శ్రద్ధ వహించాలి.. డి ఐ ఈ ఓ రవికుమార్



జిల్లా ఇంటర్ విద్య అధికారి రవికుమార్ మాట్లాడుతూ కమిషనర్ ఆదేశాల మేరకు ప్రతి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అన్ని సబ్జెక్టుల సంబంచిన అధ్యాపకులు కళాశాలకు హాజరై ఫెయిల్ అయిన విద్యార్థుల జాబితా సేకరించి వారందరికీ సమాచారం అందజేసి తరగతులకు హాజరయ్యేట్లు ప్రిన్సిపాల్ లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. అలాగే ఇంటర్మీడియట్ అడ్మిషన్ షెడ్యూలు విడుదల అయిందని ప్రతి ప్రిన్సిపాల్ పదవ తరగతి పాసైన విద్యార్థుల జాబితాలను సేకరించి ప్రత్యక్షంగా విద్యార్థులను కలుస్తూ వారిని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేర్పించేందుకు ప్రణాళికను రూపొందించాలని అన్నారు. ప్రతి అధ్యాపకుడు తన కళాశాల పరిధిలోని ప్రభుత్వ, పాఠశాలలు ప్రైవేటు పాఠశాలలు సందర్శించి విద్యార్థులను చేర్పించేందుకు కృషి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అకాడమిక్ సెల్ ఆర్గనైజర్ నరసయ్య, జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ లు పాల్గొన్నారు.

# సెల్ఫ్ డిఫెన్స్ శిక్షణతో తమను తాము రక్షించుకునే మెలకువలు నేర్చుకోవడం సంతోషం..

### నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్

టైక్వాండో మార్షల్ ఆర్ట్స్ ద్వారా సెల్ఫ్ డిఫెన్స్ శిక్షణతో తమను తాము రక్షించుకునే మెలకువలు నేర్చుకోవడం చాలా సంతోషమని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య అన్నారు. నిజామాబాద్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సెల్ఫ్ డిఫెన్స్ సమర్ కోచింగ్ క్యాంప్ ముగింపు కార్యక్రమం సందర్భంగా ఆయన మాట్లాడారు.బాలికలు సమాజంలో ఎలా ఉండాలనే విషయాలను ఈ క్యాంప్ లో నేర్చుకున్నారని, విద్యార్థినీలకు,తల్లిదండ్రులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.ప్రధానంగా ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకునేందుకు సెల్ఫ్ మోటివేషన్ తరగతుల ద్వారా ఎన్నో నేర్చుకున్నారని, తైక్వాండో, సెల్ఫ్ డిఫెన్స్ శిక్షణతో వారిని వారు రక్షించుకోవడానికి పలు మెలకువలు నేర్చుకోవడం సంతోషంగా ఉందన్నారు. ప్రతి ఒక్క విద్యార్థిని అపాయం జరిగితే స్పందించాలని చూసిన వాటిని చెప్పేందుకు ముందుకు రావడం మంచి పరిణామం అన్నారు.ప్రతీ ఒక్కరు అన్నింటిలో మంచి నైపుణ్యతలను పెంపొందించుకోవాలని, మంచిగా ఆలోచించి విద్యార్థులు లక్ష్యం వైపు అడుగులు వేయాలని సూచించారు. ఈ సమ్మర్ క్యాంప్ ద్వారా ఆలోచన దృక్పదం పెరిగి కొంతమేర మార్పు దిశగా అడుగులు వేస్తున్నారన్నారు. ఈ సమ్మర్ క్యాంప్ మీ అందరికీ ఒక గొప్ప అనుభవం కల్పిస్తుందని నమ్ముతున్నానన్నారు.ఈ వేసవి సెలవులను సద్వినియోగం చేసుకోవడానికి ఇది ఒక అద్భుతమైన అవకాశం,ఈ శిబిరం ద్వారా కొత్త నైపుణ్యాలను నేర్చుకున్నారని, ఈ శిబిరం ద్వారా మీ పై నమ్మకం పెంచుకుంటారన్నారు. మీ లక్ష్యాలను సాధించడానికి మరింత ప్రోత్సహించబడుతారని తెలిపారు.ఈ సందర్భంగా ఏప్రిల్ 25 నుంచి మే 2 వరకు జరిగిన కార్యక్రమాల గురించి నిజామాబాద్ సౌత్ సర్కిల్ సి.ఐ సురేష్ కుమార్, రిటైర్డు ఇన్స్ పెక్టర్ కిషన్, రోజువారి కార్యక్రమాల వివరాలను క్లుప్తంగా వివరించారు. ఈ ఫ్రీ సమ్మర్ క్యాంప్ లో ఏం నేర్చుకున్నారో.. ఎలా జరిగిందో విద్యార్థినీలు సైతం స్వయంగా వారు నేర్చుకున్నది సమావేశంలో తెలియజేశారు. అనంతరం తైక్వాండో ట్రెయినర్ మనోజ్ ఆధ్వర్యంలో విద్యార్థినిలు నేర్చుకున్న మెలకువలను ప్రదర్శించారు.ఈ ఫ్రీ సమ్మర్ క్యాంప్ లో శిక్షణ పొందిన వారికి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రొబేషనర్ ఐ.పి.యస్. సాయి కిరణ్ నిజామాబాద్ సౌత్ రూరల్ సి.ఐ సురేష్ కుమార్, రిటైర్డ్ ఇన్స్ట్రక్టర్ కిషన్, తైక్వాండో ట్రెయినర్ మనోజ్, జె.సి.ఐ సభ్యులు విజయానంద్, ఆర్.బి.వి.ఆర్.ఆర్ సొసైటి సభ్యులు మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒకరికి జైలుశిక్ష...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒకరికి జైలు శిక్ష పడినట్లు ఎడపల్లి ఎస్ఐ వంశీ కృష్ణ రెడ్డి తెలిపారు.ఎడపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గత నెల 12న నిర్వహించిన తనిఖీల్లో డ్రంక్ అండ్ డ్రైవ్లో పరిమితికి మించి మద్యం తాగి వాహనం నడపడంతో పట్టుబడిన ఏఆర్పీ క్యాంపు గ్రామానికి చెందిన ఓ వ్యక్తికి రెండు రోజులు జైలు శిక్ష విధించారు.ఆవ్యక్తిని స్థానిక పోలీసులు కోర్టులో హాజరుపరచగా బోధన్ స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ స్టేట్ మెజిస్ట్రేట్ శేష తల్పసాయి 2రోజులు జైలు శిక్ష విధించారు.మద్యం తాగి వాహనాన్ని నడపడం చట్టరీత్యా నేరమని తాగి వాహనాలు నడపరాదని ఎస్సై వంశీ కృష్ణ రెడ్డి తెలిపారు .అలాగే ఎడపల్లి మండల కేంద్రంలోని ఓ అంగన్వాడీ కేంద్రం వద్ద ఇద్దరు వ్యక్తులు దూమపానం చేస్తూ పట్టుబడడం జరిగిందని వారిని బోధన్ కోర్టులో హాజరు పర్చగా జడ్జి శేష తల్పసాయి వారికి కోర్టు ఆవరణలో చెట్లకు నీళ్లు పోయాలని తీర్పు నిచ్చాడని ఎస్సై తెలిపారు.

# గొటుముకులలో పశువులకు గాలికుంటు నివారణ టీకాలు



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

మాక్లూర్ మండలం గొటుముకుల గ్రామంలో,పశువులకు పశువైద్యలు గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమం నిత్వహించి పశువులకు నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా పశు వైద్యాధి డాక్టర్ లు కిరణ్ దేశపాండే మాట్లాడుతూ,పశు వైద్య,పశువర్ధక శాఖ ఆధ్వర్యములో పశువుల ఈ టీకాలకార్యక్రమం నిర్వహిస్తుందని.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయముతో నిర్వహించే ఈ గాలికుంటు నివారణ టీకాలను,పశువులు కలిగిన పాడి రైతు వినియోగించుకోవాలని అన్నారు.పశువులు పునరోత్పత్తి సామర్థ్యం తగ్గకుండా చూడాలని,పలు ఈ కార్యక్రమంలో పశు వైద్య డాక్టర్ తో పాటు, టీ వినిత వి ఎల్ వో.ఆర్ కళ్యాణి జె వి ఓ,అహ్మద్ పాషా వి ఏ,గంగాధర్, శ్యామల,పుష్ప, గోపాల మిత్రులు,పశువులు కలిగిన రైతులు పాల్గొన్నారు.

# ఎన్నికలను దృష్టిలో పెట్టుకొనే కులగణనపై కేంద్రం నిర్ణయం



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

దేశ ప్రధాని నరేంద్ర మోడీ కులగణనపై నిర్ణయం తీసుకోవడం హర్షనీయమని, కానీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కేంద్రం కులగణన ప్రకటన చేసిందని ఆలిండియా కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఐదు ఉమ్మడి జిల్లాల ఇంచార్జ్ డాక్టర్ నీలకంఠేశ్వర రావు గౌడ్ ఆరోపించారు. శుక్రవారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల చార్వాక హాల్లో రాష్ట్ర సేవాదళ్ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గతంలో 2014లో బిజెపి నేత రాజ్ నాథ్ సింగ్ ఇటువంటి ప్రకటనతో బీసీల ఓట్లు కొల్లగొట్టారని, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ పని చేయలేదని, సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేశారని గుర్తు చేశారు. రాష్ట్రంలో రాహుల్ గాంధీ సామాజిక అంశంతో బీసీలకు న్యాయం జరగాలని చిత్తశుద్ధితో కులగణన చేసి నిరూపించారని, అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టి, ఆమోదించారని, ఆ బిల్లును పార్లమెంటులో అమలు చేయాలని కోరారు. ఇప్పటివరకు ఆ బిల్లును కేంద్రం ఆమోదించలేదన్నారు. దేశమంతా బీసీలు కులగణన గురించి పోరాటం చేయడానికి సన్నద్ధులైనారని, ఈ తరుణంలో కేంద్ర ప్రభుత్వం ఓటు బ్యాంకు దెబ్బతింటుందని భయంతోనే మరల మోసపూరితంగా ప్రకటన చేశారని ఆరోపించారు. బిజెపికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే ఒక సంవత్సరంలో ఆటంకం లేని కులగణన చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ నాయకులు డి రాజేశం గౌడ్, వనజారాణి, జి రమేష్, శంకర్ గౌడ్, ఎస్ రాజయ్య, బి శ్రీశైలం, యాకూబ్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, రాజేష్ చారి లు పాల్గొన్నారు.

since 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శనివారం, 03-05-2025


## భూభారతి చట్టంలో రెవెన్యూ సదస్సులను సమర్థవంతంగా నిర్వహించాలి

**రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-






ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టంలో భాగంగా ఈ నెల 5వ తేదీ నుండి 20వ తేదీ వరకు జిల్లాకు ఒక మండలంలో నిర్వహించే రెవెన్యూ సదస్సులను పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సిసిఎల్ఎ కమిషనర్ నవీన్ మిట్టల్, గృహ నిర్మాణ శాఖ ఎండి గౌతమ్, వైద్య, ఆరోగ్యశాఖ కమిషనర్ క్రిస్టియాన జెడ్ చంగు లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులతో భూభారతి రెవెన్యూ సదస్సుల నిర్వహణ, నీట్ పరీక్షలు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు ఇతర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ, ప్రభుత్వం చేపట్టిన భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టంపై మొదటి విడతగా రాష్ట్రంలోని 4 జిల్లాలలో, 4 మండలాలలోని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి వివిధ రకాల సమస్యలపై అర్జీలను స్వీకరించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, రాష్ట్రంలోని 28 జిల్లాలలో జిల్లాకు ఒక మండలంలో ఈ నెల 5వ తేదీ నుండి 20వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించాలని తెలిపారు. జూన్ 2వ తేదీ వరకు పైలట్ ప్రాజెక్టు కింద వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. పైలట్ ప్రాజెక్టు కింద చేపట్టిన 4 మండలాలలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో భూ సమస్యలపై 12 వేల 759 దరఖాస్తులు వచ్చాయని, రాష్ట్ర వ్యాప్తంగా జరిగే రెవెన్యూ సదస్సులలో దాదాపు 15 లక్షల దరఖాస్తులు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. భూ భారతి చట్టంలో దరఖాస్తు సక్రమంగా జరిగేందుకు హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ భూములలో పొజిషన్ ఉన్న రైతుల దరఖాస్తులు క్షుణ్ణంగా పరిశీలించాలని, భూమిలేని అర్హులైన నిరుపేదలు ఉన్నట్లయితే పట్టాలు ఇచ్చేందుకు సానుకూల నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. భూ సర్వే కు సంబంధించిన సమస్యలు పరిష్కరించడంతో పాటు భూ సేకరణ కింద ప్రభుత్వం సేకరించిన భూముల వివరాలు అప్ డేట్ చేయాలని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గ పరిధిలో గల పట్టణ ప్రాంతాలలో కనీసం 500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని, పోర్టల్ లో లబ్దిదారుల ధృవీకరణ ఆధార్ నెంబర్లతో పూర్తి చేయాలని తెలిపారు. 600 చదరపు గజాల కంటే ఎక్కువ విస్తీర్ణంలో ఇంటి నిర్మాణం చేపట్టినట్లయితే కేంద్ర ప్రభుత్వ నిధులు రావని లబ్దిదారులకు వివరించి నిర్ణీత ప్రదేశంలో ఇల్లు నిర్మించుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పైలట్ గ్రామాలలో మంజూరు చేసిన 51 వేల ఇందిరమ్మ ఇండ్లలో ఇప్పటి వరకు 10 వేల నుండి 12 వేల వరకు ఇంటి నిర్మాణాలు మాత్రమే ప్రారంభమయ్యాయని, మిగతా వాటి ప్రారంభానికి అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల కమిటీలు తమకు అందిన జాబితాను క్షేత్రస్థాయిలో పరిశీలించి అనర్హులను తొలగించాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ, భూభారతి చట్టం అమలులో అధికారులు అందుబాటులో ఉన్న సమయాన్ని దృష్టిలో ఉంచుకొని దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలని, ఎలాంటి పొరపాట్లు లేకుండా పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. ఇందులో భాగంగా ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం, కామారెడ్డి జిల్లా లింగంపేట మండలం, ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం, నారాయణపేట్ జిల్లా మద్దూర్ మండలాలలో పైలట్ ప్రాజెక్టుగా రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ నెల 4వ తేదీన నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, రాష్ట్రంలోని 24 జిల్లాలలో 190 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, 72 వేల 507 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నారని తెలిపారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా సమర్థవంతంగా పరీక్షలు నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టంలో భాగంగా పైలట్ మండలముగా జిల్లాలోని భీమారం మండలాన్ని ఎంపిక చేయడం జరిగిందని, ఈ నెల 5వ తేదీ నుండి 20వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించి పరిష్కార దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో బృందాలను నియమించి ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందని, నిర్ణీత నమూనాలో దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, గ్రామ సభకు 2 రోజుల ముందే గ్రామాలలో ప్రజలందరికీ తెలిసే విధంగా విస్తృత ప్రచారం నిర్వహిస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల కమిటీ అందించిన జాబితాలో అధికారులతో క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులను ఎంపిక చేసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియను వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో నీట్ పరీక్షను పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని, జిల్లాలో 4 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, 1 వేయి 204 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నారని, పరీక్షా కేంద్రంలో అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలవకుండా పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవడం జరిగిందని, నిబంధనల ప్రకారం నీట్ పరీక్షను సమర్థవంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, గృహ నిర్మాణ ప్రాజెక్టు అధికారి బన్సీలాల్, కెజిబివి ప్రిన్సిపల్ ప్రసాద్, ఎసిపి ప్రకాష్, తహశిల్దార్లు, భూ సర్వే ఎడి శ్రీనివాస్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు రక్షణ కల్పించడమే షీ టీం కర్తవ్యం



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

ఆకతాయిల ఆట కట్టించి, మహిళలకు రక్షణ కల్పించడమే షీ టీం కర్తవ్యమని షీ టీం సభ్యులు తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని సైన్స్ కేంద్రంలో విద్యార్థులకు షీ టీం ఆద్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీం సభ్యులు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ వారి పిల్లలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి తెలపాలని సూచించారు. ఈసందర్భంగా వారికి సైబర్ నేరాల గురించి అవగాహన కల్పిస్తూ, మహిళలు ఎదైనా సమస్య వస్తే, వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. వచ్చిన ఫిర్యాదు పై తక్షణమే షీ టీం పోలీసులు స్పందించి, సంబంధిత విభాగాలకు సమాచార అందజేయడం ద్వారా ఫిర్యాదు చేసిన మహిళకు షీ టీం బృందాలు సహాయం చేస్తాయని తెలిపారు. ఆకతాయిల నుండి మరీ ఇతర వేధింపులకు గురవుతున్న మహిళలు ఫిర్యాదు చేయాలంటే షీ టీం నెంబర్ 6303923700 ను సంప్రదించాలని, అదేవిధంగా అత్యవసర సమయంలో డల్ 100కు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు. ఈ కార్యక్రమంలో సైన్స్ కేంద్రం ఇంచార్జ్, షీ టీం సభ్యులు శ్రావణ్, జ్యోతి, శ్రీలత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

దేశంలో జనగణన, కులగణన చేయుటకు నిర్ణయించినందుకు గాను శుక్రవారం పట్టణంలోని పాత బస్టాండ్ లో బిజెపి, వివిధ సంఘాల ఆధ్వర్యంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు మార్త కుమారస్వామి, బీసీ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు పెద్దపల్లి సత్యనారాయణ, బిజెపి సీనియర్ నాయకులు డివి దీక్షితులు, ఎస్సీ మోర్చా జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి రొడ్డ మోహన్, నాయకులు రాంటెంకి దుర్గరాజు, కోలేటి శివ, కొంతం రాజు, ఎర్రోజు శ్రీనివాస్, పారిపల్లి శ్రీనివాస్, ఓం ప్రకాష్, రామ్మూర్తి, మొగిలి, అంజయ్య, రాజేంద్రప్రసాద్, చెలిమేటి చంద్రమౌళి, జువ్వాజి భాస్కర్, సత్యనారాయణ లు పాల్గొన్నారు.

## కమ్యూనిస్టుల పాలనల్లోనే ప్రజా సమస్యలు పరిష్కారం..

**సిపిఎం జిల్లా కార్యదర్శి సంకె రవి**




టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

ప్రజలను 76 ఏళ్లుగా పరిపాలించిన పార్టీలైన బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్ పాలనలో ప్రజలు సమస్యల సుడిగుండంలో చిక్కుకోవడం జరిగిందని, కమ్యూనిస్టు పాలనలోనే ప్రజల సమస్యలు పరిష్కారామవుతాయని సిపిఎం జిల్లా కార్యదర్శి సంకె రవి తెలిపారు. 139వ మేడే వారోత్సవాల సందర్భంగా శుక్రవారం జిల్లాలోని వేమనపల్లి మండలం బుయ్యారం గ్రామంలో సిపిఎం నాయకులు మరమల మల్లేశ్వరి, శంకర్, గోగల లక్ష్మీ నాయకత్వంలో నిర్వహించిన మేడే వారోత్సవాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై, అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 76 సంవత్సరాలు గడిచినప్పటికీ నేటికీ ప్రజల సమస్యలు పరిష్కారం కాలేదని, పేదరికం పెరిగిపోయిందని ఆరోపించారు. దేశ రాజ్యాంగం ఇచ్చిన హక్కులైనా ప్రతి ఒక్కరికి ఇల్లు, చదువు, ఉద్యోగం, ఆరోగ్యం నేటికీ అందరి ద్రాక్ష లాగా మిగిలిపోయాయని విమర్శించారు. పాలకులు కార్పొరేట్ సంస్థల యాజమాన్యాలకు ఊడిగం చేయడం జరుగుతుందన్నారు. వేమనపల్లి మండలంలో అన్ని గ్రామాల్లో అటవీశాఖ అధికారులు పేదల సాగులో ఉన్న భూములను, పట్టా భూములను సాగుచేసుకొనివ్వడం లేదని ఆరోపించారు. పేదలపై అక్రమ కేసులు పెట్టి, జైలు పాలు చేయడం జరుగుతుందన్నారు. పేదలు నివాసం ఉంటున్న గ్రామంలో గుడుంబా, బెల్ట్ షాపులో మద్యం ఏరులై పారుతున్న ఎక్సైజ్, పోలీస్ శాఖ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. దీనివల్ల పేదలు వారి కుటుంబాలు తీవ్రంగా నష్టపోతున్నాయని తెలిపారు. ప్రతి కుటుంబానికి ఇల్లు, భూమి, ఉద్యోగం, స్వేచ్ఛ అనే రాజ్యాంగ హక్కులు సైతం నేటి పాలకులు అందజేయడం లేదని, నేడు ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్య సోషలిస్టు వ్యవస్థలోనే పరిష్కారం అవుతాయని స్పష్టం చేశారు. ప్రజలు సిపిఎం పార్టీని బలోపేతం చేయడంతోనే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గుమసా అశోక్, నాయకులు కామెర మధుకర్, సరిత, బొందయ్య, మల్లయ్య, రామయ్య, జయ లు పాల్గొన్నారు.

## వడదెబ్బ నివారణ, జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



వేసవి తీవ్రత దృష్ట్యా వడదెబ్బకు గురి కాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టేందుకు చర్యలు చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. అధిక ఉష్ణోగ్రత నేపథ్యంలో వైద్య, ఆరోగ్య శాఖతో పాటు, ఇతర శాఖల జిల్లా అధికారులు వడదెబ్బ నివారణపై వారి శాఖల ప్రణాళికకు అనుగుణంగా వేసవి తీవ్రత సమయంలో చేయవలసిన, చేయకూడని వాటి గురించి క్షేత్రస్థాయిలో ప్రతి నివాస ప్రాంతంలో ప్రజలకు తెలియజేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వాతావరణ మార్పుల ప్రభావం వల్ల సాధారాణానికి మించి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నందున ప్రజలు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. మధ్యాహ్నం సమయంలో వీలైనంత వరకు ఇంట్లోనే ఉండాలని, ఒకవేళ బయటకు వెళ్ళవలసి వస్తే తలకు టోపీ ధరించడం, తువ్వాలు చుట్టుకోవడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎండ వేడిమి సమయాలలో సాధ్యమైనంత వరకు ప్రయాణాలు చేయకూడదని, చల్లదనాన్ని అందించే నీడ ప్రదేశాలలో ఉండాలని అన్నారు. సాధారణ సమయాల కంటే వేసవిలో ఎక్కువ మోతాదులో ద్రవ పదార్థాలు తీసుకోవాలని, తేలికపాటి, తెల్లటి కాటన్ వస్త్రాలను ధరించడం వంటివి చేయాలని, త్వరగా వడదెబ్బకు లోనయ్యే స్వభావం కలిగిన వారు విధిగా జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. వృద్ధులు, చిన్నారుల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఆయా కార్యాలయాలు, వ్యాపార, వాణిజ్య సంస్థలు, సముదాయాలలో పనిచేసే ఉద్యోగులు, కార్మికులు వేసవి తీవ్రత వల్ల వడదెబ్బకు లోను కాకుండా తగిన ఏర్పాట్లు చేయాలని, ఈ మేరకు ఉపాధి హామీ కార్మికులు ఉదయం, సాయంత్రం వేళలలో ఉష్ణోగ్రత తక్కువగా ఉన్న సమయాలలో పనులు చేసేలా, పని ప్రదేశాలలో తప్పనిసరిగా నీడనిచ్చేలా షామియానాలు, త్రాగునీటి వసతి, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అవసరమైన మందులు అందుబాటులో ఉండే విధంగా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుందని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాలలో వైద్యాధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ, వడదెబ్బ నివారణ ఔషధాలు సరిపడా అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, వడదెబ్బ తగలకుండా పాటించవలసిన జాగ్రత్తలపై ప్రజలకు వివరించాలని తెలిపారు. ప్రజలు ఎవరైనా వడదెబ్బకు గురైతే, వెంటనే వారిని సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్ళి, తక్షణ చికిత్స చేయడం జరుగుతుందని, ప్రజలు అధిక ఉష్ణోగ్రత సమయంలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు

## మేడే స్ఫూర్తితో ఉద్యమించాలి



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

మేడే స్ఫూర్తితో కార్మికులు, రైతులు, కూలీలు రానున్న రోజుల్లో కొత్త శకానికై పోరాటానికి నాంది పలకాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొడెంకి చందు పిలుపునిచ్చారు. మేడే వారోత్సవాల సందర్భంగా జిల్లాలోని కోటపల్లి మండలం రాంపూర్ గ్రామంలో నిర్వహించిన కార్యక్రమానికి నేను ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా సిపిఎం మనుమడ్ల అనసూర్య అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు.అనంతరం చందు మాట్లాడుతూ, వేలమంది కార్మికులు అమరులైతే,ఎనిమిది గంటల పని విధానం అమల్లోకి వచ్చిందని,వచ్చిన ఎనిమిది గంటల పని విధానాన్ని కేంద్ర ప్రభుత్వం 12 గంటలు 14 గంటలకు మార్చే యోచనలో ఉన్నారని ఆరోపించారు.దానిని తిప్పి కొట్టాలంటే కార్మికులందరూ ఐక్యంగా పోరాటంలోకి రావాలని పిలుపునిచ్చారు.రైతులకు స్వామినాథన్ కమిషన్ అమలు చేస్తామన్న ప్రభుత్వాలు,గద్దెనెక్కిన తర్వాత కార్పొరేట్ల ప్రయోజనాల కోసం పాటుపడుతున్నారని విమర్శించారు.కార్మికులకు 44 చట్టాలు ఉన్న వాటిని నాలుగు కోడ్ లుగా చేసి, కార్మికుల హక్కులను కాల రాస్తున్నారని ఆరోపించారు. ఉపాధి హామీ కూలీలకు కనీస కూలీ అందడం లేదన్నారు.ఇవన్నీ అమలు కావాలంటే మరో పోరాటానికి ప్రజ లందరూ సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు రాతపల్లి నాగేష్ పాల్గొన్నారు.

## అంతర్జాతీయ స్థాయిలో రాణించాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



జాతీయ స్థాయి మాస్టర్స్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్లో 75 ప్లేస్ కేటగిరీలో సింగిల్స్, డబుల్స్ విభాగంలో కాంస్య పతకం సాధించిన జిల్లా క్రీడాకారుడు వి.రాజలింగు అంతర్జాతీయ స్థాయిలో రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ చాంబర్ లో థాయిలాండ్ లో జరిగే అంతర్జాతీయ టోర్నమెంట్ కు ఎంపికైన రాజలింగుకు బ్యాడ్మింటన్ సంఘం తరుపున 20వేల రూపాయల చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఇటీవల గోవాలో జరిగిన జాతీయ స్థాయి టోర్నమెంట్లో కాంస్య పతకం సాధించి అంతర్జాతీయ స్థాయికి ఎంపిక కావడం అభినంద నీయమని,అంతర్జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్యాడ్మింటన్ అకాడమీ చైర్మన్ కందికట్ల మధు కుమార్,ప్రతినిధులు నల్ల వెంకటేశ్వర్ల,నలివెల శంకర్,వెన్నపురెడ్డి నరేష్ పాల్గొన్నారు.

## కులగణనపై కేంద్ర ప్రభుత్వ నిర్ణయం హర్షనీయం

**బిజెపి ఆధ్వర్యంలో ప్రధాని చిత్రపటానికి పాలాభిషేకం**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని తీసుకున్న నిర్ణయం హర్షనీయమని బిజెపి మంచిర్యాల పట్టణ అధ్యక్షుడు అమిరిశెట్టి రాజ్ కుమార్, బీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బొడ్డున మల్లేష్, మంచిర్యాల మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గాజుల ముఖేష్ గౌడ్ లు తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని బిజెపి జిల్లా కార్యాలయంలో బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దేశవ్యాప్త కులగణనపై ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని తెలిపారు. దీనితో రిజర్వేషన్ ఫలాలు అన్ని కులాల వారికి అందుతాయని, సామాజిక న్యాయం అన్ని కోణంలో కలుగుతుందన్నారు. రాబోయే రోజుల్లో ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం మరిన్ని చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకొని, ప్రజలకు సుపరిపాలన అందించే విధంగా పాలన కొనసాగుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి పల్లి రాకేష్, మంచిర్యాల అసెంబ్లీ కన్వీనర్ తోట మల్లికార్జున్, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శులు బోయిని హరికృష్ణ, రెడ్డిమల్ల అశోక్, ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షుడు దేవరకొండ వెంకన్న, జిల్లా కార్యదర్శి నాగుల రాజన్న, బెల్లంకొండ మురళి, పూదారి రాంచందర్, బీజేవైఎం పట్టణ కార్యదర్శి చిరంజీవి, నాయకులు మేరడికొండ శ్రీనివాస్, తరుణ్ సింగ్, రవీందర్ యాదవ్, పవన్ కుమార్, అనిల్ కుమార్, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భూములకు పరిహారం ఇప్పించండి

## ఎమ్మెల్సీ కవితను కోరిన మాజీ జెడ్పిటిసి

టైమ్స్ ఆఫ్ వార్తా - సదాశివనగర్



కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం లింగంపల్లి, ధర్మారావు పేట్, ఆమర్లబండ గ్రామాల రైతుల భూములు కాలేశ్వరం ప్రాజెక్టు కాలువలు నిర్మాణంలో కోల్పోయారని వారికి నష్టపరిహారం రాలేదని వెంటనే వాటికి సంబంధించిన నిధులను విడుదలయ్యే విధంగా ప్రయత్నించాలని మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు ఎమ్మెల్సీ కవితను కోరారు. ఈ విషయంలో సంబంధిత మంత్రి మరియు అధికారులతో మాట్లాడాలని ఎమ్మెల్సీ కవితను శుక్రవారం హైదరాబాదులోని ఆమె నివాసంలో కలిసి విజ్ఞప్తి చేశారు.ఎంతోమంది అట్టడుగు వర్గాల పేద రైతుల భూములు కాలువలు నిర్మాణంలో కోల్పోయినప్పటికీ, చాలా రోజులుగా నష్టపరిహారం రాలేదని అధికారుల చుట్టూ తిరిగిన ఫలితం దక్కడం లేదన్నారు. దీంతో ఎలాగైనా ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి, రైతులకు న్యాయం చేయాలని ఎమ్మెల్సీ కవిత కు విజ్ఞప్తి చేశారు. ఈ విషయంలో రైతులు ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని, తాను స్వయంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, నష్టపరిహారానికి సంబంధించి డబ్బులు విడుదలయ్యే విధంగా కృషి చేస్తానన్నారు. అంతే కాకుండా 22వ ప్యాకేజీ లో యాచారం వద్దనిర్మించే సబ్ స్టేషన్ భూగర్భ కాలువల నిర్మాణం నిధులు లేక నిలిచిపోయిందని, నిధులు విడుదల అయ్యే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు ఎమ్మెల్సీ కవితకు విజ్ఞప్తి చేశారు. ఎలాగైనా సరే విధానమండలి సభ్యురాలుగా వచ్చే సమావేశంలోనైనా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి నిధులు మంజూరు అయ్యేవిధంగా ప్రయత్నించాలన్నారు. దీని ద్వారా కామారెడ్డి ,ఎల్లారెడ్డి మెట్ట ప్రాంత రైతులకు సాగునీరు అంది శాశ్వతంగా కరువు దూరమవుతుందన్నారు. దీని కోసం ప్రయత్నిస్తే ఎల్లకాలం రైతు హృదయాల్లో నిలిచిపోతారని ఆమె దృష్టికి తెచ్చారు. ఎన్నో ఏళ్లుగా 22వ ప్యాకేజీలో పనులు ప్రారంభించినప్పటికీ మందకోడిగా జరుగుతున్నాయని, పనులు చేపట్టే ఏజెన్సీ నిలదీస్తే తమకు బిల్లు లేక పనులు చేయలేకపోతున్నామని సమాధానం ఇస్తున్నారన్నారు. ఎలాగైనా సరే 22 ప్యాకేజ్ లో భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం అలాగే ప్యాకేజీ పనులు ప్రారంభం కావడానికి దశలవారీగా నిధులు కేటాయించే విధంగా ప్రయత్నించాలని ఎమ్మెల్సీ కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి వెంట ధర్మరావుపేట సురేష్, సాయిలు, ఎల్లయ్య తదితరులున్నారు.

# జానకిపురంలో మా ఇంటి మణిద్వీపం

## పాల్గొన్న మండల అధికారులు

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



మా ఇంటి మణిదీపం కార్యక్రమం మండల పరిధిలోని జానకిపురం గ్రామంలో నిర్వహించారు. గ్రామంలోని గండేపల్లి అనూష, గోపాల్ రావు దంపతులకు ఇటీవల ఆడపిల్ల జన్మించింది. దంపతుల ఇంటికి వచ్చిన తాసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్ ,మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య, సిడిపిఓ బాల త్రిపుర సుందరి,మండల హెల్త్ సూపర్వైజర్లు శోభారాణి, ఐ సి డి ఎస్ సూపర్వైజర్లు సుజాత, రమాదేవి ఆడపిల్ల పుట్టుక వేడుక నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లు, కుటుంబ సభ్యులు ఇంటిని అందంగా అలంకరి%శీ%చారు. లిఆడపిల్లను పుట్టనిద్దాం ఆడపిల్లను పెరగనిద్దాం అనే నినాదాలతో ముగ్గులు వేసి అధికారులకు స్వాగతం పలికారు. అనంతరం అనూష, గోపాల్ రావు దంపతులను ఘనంగా సత్కరించారు. చిన్నారి అనన్యకి ఆశీర్వాదనం అందజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ అందజేసిన ప్రశంసా పత్రాన్ని అనూష దంపతులకు అందించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఆడపిల్లల పుట్టిన ఇంటికి వెళ్లి స్వీట్ బాక్స్ ,శాలువాలతో సత్కరించాలన్న జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు .సమాజానికి ఆడపిల్ల ఆవశ్యకత ఎలాంటిదో వివరించారు. ఆడపిల్లలను రక్షించుకోవలసిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. జిల్లా శిశు సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు .తద్వారా నేడు సమాజంలో అన్ని రంగాల్లో పురుషులకు దీటుగా మహిళలు రాణిస్తున్నట్లు తెలిపారు. కలెక్టర్ ఆలోచన పట్ల గ్రామ ప్రజలు హర్షతి రేఖలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్లు సుజాత ,రమాదేవి గిర్దావర్ మైథిలి, హెల్త్ సూపర్వైజర్ స్వర్ణలత ,అంగన్వాడి టీచర్లు షేక్ చాంద్ తార, విజయలక్ష్మి, ఏఎన్ఎం జయమ్మ ,సాయి లక్ష్మి, ఆశా కార్యకర్త అరుణ , గ్రామ మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# కులగణనపై కేంద్ర ప్రభుత్వం నిర్ణయం చారిత్రాత్మకం



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

దేశంలో కుల గణంకాలు చేపట్టేందుకు కేంద్ర మంత్రివర్గం తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమైనదని బీసీ సంఘాల నాయకులు తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో బీసీ సంఘాల నాయకులు మాట్లాడుతూ, కేంద్ర మంత్రివర్గానికి కుల గణాంకాల పరిశీలనకు ఆమోదం తెలిపినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. దేశంలోని సామాజిక న్యాయం, సమానత్వానికి ఇది ఒక కీలక మెట్టు అని అభివర్ణించారు. కుల గణాంకాలతోనే దేశంలోని వాస్తవిక సామాజిక వర్గాల పరిస్థితిని సమగ్రంగా అర్థం చేసుకునే అవకాశం లభిస్తుందన్నారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన ప్రజల జనాభా, జీవన స్థితిగతులు, విద్యా, ఉద్యోగ అవకాశాలలో వారి స్థితి, తదితర అంశాలపై స్పష్టత కలుగుతుందని తెలిపారు. ఇది ప్రజాస్వామ్యంలో సమాన అవకాశాల కోసం ఒక బలమైన సాధనంగా మారుతుందన్నారు. ఓబీసీ వర్గానికి ఇది ఎంత అవసరమైన విజయమని, గత ఎన్నో దశాబ్దాలుగా ఓబిసి వర్గాలు తన జనాభా మేరకు హక్కులు పొందాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, రిజర్వేషన్లు, విద్యా, ఉద్యోగాల్లో సమానావకాశాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ వస్తున్నాయని గుర్తు చేశారు, కానీ స్పష్టమైన గణాంకాలు లేకపోవడం వల్ల ఆ డిమాండ్లకు పునాది లేకుండా పోయిందని తెలిపారు. ఈ నేపథ్యంలో కుల గణాంకాలు ఆమోదించడం ఓబీసీ ల న్యాయమైన పోరాటానికి అండగా నిలుస్తుందన్నారు. ఈ నిర్ణయం తీసుకోవాడానికి ప్రాధాన్యత ఇచ్చిన దేశ ప్రధాని నరేంద్ర మోడీకి, కేంద్ర మంత్రివర్గ సభ్యులకు, ప్రధాన ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీకి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా గతంలో నుంచి కుల గణాంకాల కోసం పోరాడుతున్న సామాజిక న్యాయ నేతలు, విద్యావేత్తలు, విద్యార్థి సంఘాలు, ప్రజా సంఘాలను సైతం మన స్ఫూర్తిగా అభినందించారు. కుల గణాంకాలు పూర్తి పారదర్శకతతో, సాంకేతిక పరంగా, కచ్చితంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. దీనిని విజయవంతంగా పూర్తి చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిపూర్ణ సహకారం అందించాల్సిన అవసరం ఉందని తెలిపారు. కుల గణాంకాల ఫలితాలను ప్రజలతో పంచుకుంటూ, వాటి ఆధారంగా సంక్షేమ పాలనకు దారి తీయాలని ఆకాంక్షించారు. ఈ చారిత్రాత్మక నిర్ణయంతో దేశంలో సమానత్వ సాధనకు బలమైన అడుగు పడిందని, ఇది భవిష్యత్ తరాలకు న్యాయంగా, సమగ్రంగా అభివృద్ధి చెంద మార్గాన్ని చూపిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు పేరం అలేఖ్య, దుర్గం రాజేశం గౌడ్, గుమ్ముల శ్రీనివాస్, వడ్డేపల్లి మనోహర్, విద్యార్థి నాయకులు చేరాల వంశీ, నటేశ్వర్, హరీష్ గౌడ్, రాజేష్ చారి, శ్రీనివాస్, శివతేజ, శ్రీశైలం, శంకర్ గౌడ్ లు పాల్గొన్నారు.

# వేగంగా ధాన్యం కొనుగోలు

## జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



జిల్లాలో రైతులకు ఇబ్బందులు లేకుండా వేగంగా ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. జిల్లాలో నేటికీ 332 దాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి, 154 కేంద్రాలతో 33,740.120 ధాన్యాన్ని 3818 మంది రైతుల వద్ద నుండి కొనుగోలు చేసి, 13.43 కోట్ల రూపాయల చెల్లింపులు చేయడం జరిగిందని వివరించారు. నిత్యం 4 వేల నుండి 6 వేల టన్నుల ధాన్యం ఖాంటా వేసి, 155 లారీలతో 1600 - 3000 టన్నుల ధాన్యాన్ని కరీంనగర్ లోని ని 26 మిల్లులకు, మంచిర్యాల లోని 16 మిల్లులకు తరలించడం జరుగుతుందని తెలిపారు. రైతులు పండించిన దాన్యం నష్టపోకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రతిరోజు 3 నుంచి 4 కోట్ల రూపాయలు రైతులకు చెందిన బ్యాంక్ ఖాతాలో జమ చేయడం జరుగుతుందని గమనించాలన్నారు. రైతులు ఆటోమేటిక్ యంత్రంతో శుభ్రం చేసి, కొనుగోలు కేంద్రాలకు ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ధాన్యాన్ని తీసుకురావాలని సూచించారు. అకాల వర్షం కురిస్తే కొనుగోలు కేంద్రంలో అందుబాటులో ఉన్న టార్పోలిన్ వాడుకోవాలని, ధాన్యం కొలతలు పరీక్షించి, గ్రేడ్ ఏ ధాన్యం, కామన్ ధాన్యం అని నిర్ణయించుకోవాలని, ఆ విధంగా మంచి ఫలితాలు పొందడానికి అవకాశం ఉందన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ జిల్లా పరిషత్ చైర్మన్



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

చింతకాని మాజీ ఎంపీపీ పెనుగోటి రత్నాకర్ కుమార్తె నిశ్చితార్థానికి చింతకాని మండల స్థానిక ప్రజాప్రతినిధులు పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తల తో కలిసి హాజరై కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు దంపతులు.

# చిన్నారులను ఆశీర్వదించిన వివిధ రాజకీయ పార్టీల నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

చింతకాని మండల పరిధిలోని కోదుమూరు గ్రామానికి చెందిన నక్కన బోయిన వీరబాబు ఉమా రాణి దంపతుల కుమార్తె, కుమారుడు లిఖిత ,గోపి లా పంచ కట్టు, ఓణీల కార్యక్రమం లో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కన్నెబోయిన గోపి, మధిర డివిజన్ సిపిఎం పార్టీ కార్యదర్శి మేడిపల్లి గోపాలరావు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి రాచ్చ బండి రాము ,టిడిపి నాయకులు తేలుకుంట్ల శ్రీనివాస్, సిపిఐ నాయకులు మార్గ శ్రీనివాస్ రావు, బస్వాపురం గోపాల మిత్ర బుర్ర ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి జైపూర్ మండల అధ్యక్షుడిగా దూట రాజ్ కుమార్




## బిజెపి మండల అధ్యక్షుడిగా రెండవసారి ఎన్నిక

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలోని జైపూర్ మండలం నర్వ గ్రామం తాజా మాజీ సర్పంచ్ దూట రాజ్ కుమార్ రెండవసారి భారతీయ జనతా పార్టీ (బిజెపి) జైపూర్ మండల అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఈ మేరకు శుక్రవారం రాజ్ కుమార్‌కు పార్టీ జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర గౌడ్ జైపూర్ మండల అధ్యక్షుడిగా నియమిస్తూ,నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ తనను నమ్మి జైపూర్ మండల అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించిన బిజెపి జిల్లా నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.తన అభిమాన కార్యకర్తలకు, సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.నిరంతరం ప్రజల్లో ఉండి,ప్రజాసేవకే ఎల్లప్పుడూ కృషి చేస్తానన్నారు. అధిష్టానం ఇచ్చిన గౌరవానికి కట్టుబడి ఉంటానని,మండలంలో బిజెపి బలోపేతానికి కృషి చేస్తూనే ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతానని తెలిపారు.


# సీఎంఆర్ చెక్కును అందజేసిన కాంగ్రెస్ నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సిఫార్సు మేరకు సీఎంఆర్ చెక్కును అందజేసిన కాంగ్రెస్ నాయకులు.కోమట్లగూడెం గ్రామానికి చెందిన బొగ్గుల కాశమ్మకు 42,500 -/ రూపాయల చెక్కును అందజేశారు.కార్యక్రమంలోగ్రామ శాఖ అధ్యక్షుడు అవులూరి వెంకట్రామిరెడ్డి, గ్రామ ఉపాధ్యక్షుడు,చింతకాని మండల ఎస్సీ సెల్ కార్యదర్శి తడికమళ్ళ రమేష్,సీనియర్ నాయకులు లక్కిరెడ్డి బాబుల్ రెడ్డి,రాయల శ్రీనివాసరావు, సిపిఐ మాజీ కార్యదర్శి అవులూరి రామ్ రెడ్డి,సీనియర్ నాయకులు అవులూరి రామి రెడ్డి, బొగ్గుల నాగిరెడ్డి, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# చెరువు శిఖమును కాపాడండి సబ్ కలెక్టర్‌కు వినతి



టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

బాన్సువాడ మండలంలోని హనుమాజీ పేట్ పెద్ద చెరువు భూములను కొందరు వ్యక్తులు కబ్జా చేస్తున్నారని రైతులు ఆరోపించారు. ఈ మేరకు శుక్రవారం బాన్సువాడ సబ్ కలెక్టర్ కార్యాలయంలో డిఏఓ సువర్ణకు వినతిపత్రం అందజేశారు. చెరువు కింద వందల ఎకరాల ఆ యకట్టు ఉందని, శికం కబ్జా అవుతున్నడంతో భవిష్యత్తులో నీటి ఇబ్బందులు ఎదురై అవకాశాలు ఉన్నాయని వివరించారు. చెరువు శిఖమును జెసిబి టిప్పర్ల సాయంతో చదును చేస్తున్నారని, అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సుధాకర్ రెడ్డి, గ్రామస్తులు సాయిలు ,సంజీవ్, ప్రవీణ్, వెంకట్ గౌడ్, సాయిబాబా, జనార్ధన్, నాగభూషణం, తదితరులు, పాల్గొన్నారు.

# పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు

టైమ్స్ ఆఫ్ వార్త -గాంధారి



గాంధారి మండలంలోని చేద్మల్ తాండ లో శుక్రవారం రోజు పశువులకు గాలి కుంటూ వ్యాధి టీకాలు వేసినట్లు వైద్య సిబ్బంది తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.పశువులు రోగాల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తగా టీకాలు వేయించాలని పశువు పాల కులకు సూచించారు.ఈ కార్య క్రమంలో గోపాల మిత్ర రాములు,వి ఏ సురేష్,ఓ ఎస్ గంగాధర్,మట్టా రెడ్డి,రమేష్, పాల్గొన్నరు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# ఉగ్ర దాడికి నిరసనగా ఆల్విన్ కాలనీలో ముస్లింల ర్యాలీ..


### దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి..

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

కశ్మీర్‌లోని పహల్గామ్ లో పర్యాటకులపై పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు దాడి చేసి 26 మందిని కాల్చి చంపడాన్ని నిరసిస్తూ శేర్లింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండలో ముస్లింలు ర్యాలీ నిర్వహించారు. శుక్రవారం నమాజ్ ( ప్రార్థన) అనంతరం, ఎల్లమ్మ బండ చౌరస్తా లోని మిసైల్ మెన్ ఏపిజే అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాల వేసి జాతీయ జెండాలను పట్టుకుని. పాకిస్తాన్ మూర్దాబాద్, డౌన్ డౌన్. హిందూస్తాన్ జిందాబాద్ అని హిందూ, ముస్లిం భాయ్ భాయ్ అంటూ నినాదాలు చేశారు. ఉగ్రవాదులకు వ్యతిరేకం గా నినాదాలు చేశారు. మతంపై ద్వేషం నింపుకొని దాడులు చేయడం దారుణం అన్నారు. పాకిస్తాన్ చేయించినట్టి హేయమైన చర్యకు పాకిస్తాన్ కి తగిన బుద్ధి చెప్పాలని దానికి ప్రభుత్వానికి మేము అండగా ఉంటామని తెలిపారు. దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలను ఆదుకోవాలని, ఈ దాడులకు బాధ్యులైన తీవ్రవాదులపై కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్‌లో దాడులు జరగకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమం లో ముస్లిం యువకులు,మత పెద్దలు భారీ గా పాల్గొన్నారు...




## పోతంగల్ కలాన్ లో వీరబ్రహ్మేంద్రస్వామి నాటక ప్రదర్శన



టైమ్స్ ఆఫ్ వార్త-గాంధారి

గాంధారి మండలంలోని పోతంగల్ కలాన్ గ్రామంలో వీరబ్రహ్మేంద్రస్వామి నాటక ప్రదర్శన ప్రారంభం అయినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ నాటక ప్రదర్శన మూడు రోజులపాటు జరుగుతుందని గ్రామస్తులు తెలిపారు. ఈ నాటక ప్రదర్శనలో గ్రామ యువకులు వివిధ కళారూపాలతో అభి యాన్ని ప్రదర్శించారు. నాటక ప్రదర్శనను వివిధ గ్రామాల నుండి వచ్చిన ప్రజలు ఆసక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతిలో ఉత్తీర్ణులైన పిల్లలను అభినందించిన కాంగ్రెస్ నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

గాంధీనగర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోగ్రామానికి చెందిన టెన్త్ క్లాస్ ఎంతో కష్టపడి చదివి ఉత్తీర్ణులైన పిల్లలందరికీ స్వీట్లు అందజేసి అభినందనలు తెలిపారు. మరియు పిల్లలందరికీ ఇంకా ఉన్నత స్థానంలో ఎదగాలని వారు తెలియజేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు ఓర్సు వీరభద్రం, గాంధీనగర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంగూరి రమేష్, పెనుగొండ వెంకన్న,బూరుగడ్డ లక్ష్మీనారాయణ, ఎస్.కె మదర్, ఎస్.కె కాసిం,బాబా,ఖాన్,పెనుగొండ ప్రసాద్, బత్తుల రాంబాబు, రాజు, బోయకొండ,పాల్గొన్నారు.

# 145 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్ చెక్కులు పంపిణీ

- కాంగ్రెస్ అధికారంలోకి వస్తే తులం బంగారం అన్నారు, ఇప్పటికీ అది నోచుకోలేదు.. : ఎమ్మెల్యే కృష్ణా రావు
- మోసపూరిత హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి కాంగ్రెస్ ప్రభుత్వం పబ్బం గడుపుతోంది..

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి




కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కూకట్పల్లి ,బాలా నగర్ మండలానికి సంబంధించి కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. ఇందులో బాలనగర్ మండలానికి సంబంధించి 145 మంది లబ్ధిదారులకు కూకట్ పల్లి మండలానికి సంబంధించి 80 మంది లబ్ధిదారులకు మొత్తం 225 మందికి చెక్కులు పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ముఖ్యమంత్రి కేసీఆర్ నిరుపేద ఆడ బిడ్డ పెళ్లయితే వారి ఇబ్బందులు తెలుసుకొని వారికి అండగా ఉండాలన్న ఉద్దేశంతో మొదట యాభై ఒక్కవేలను ఇచ్చేవారని తర్వాత 71 వేలుగా చేసి మళ్లీ ఆయన అంతటాయిని ఒక లక్షా నూట పదహారు రూపాయలు దేశంలో ఎక్కడా లేనివిధంగా.. అందించడం జరిగిందని మరి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే తులం బంగారం ఇస్తామన్నారని ఇప్పటికీ అది నోచుకోలేదని.. లేనిపోని హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి కాంగ్రెస్ ప్రభుత్వం పబ్బం గడుపుతోందన్నారు.

ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు... ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ముద్దం నరసింహ యాదవ్ ,పండాల సతీష్ గౌడ్, ఆవుల రవీందర్ రెడ్డి, మందడి శ్రీనివాసరావు, పగుడాల శిరీష బాబురావు ,మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ గౌసుద్దీన్..ఏం ఆర్ ఓ లు శ్రీనివాస్..స్వామి, నాయకులు ప్రజలు పాల్గొన్నారు...

## పదవ తరగతి డివిజన్ టాపర్ సహస్రను సన్మానించిన పోచారం శ్రీనివాస్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ లోని వాసవీ హైస్కూల్ లో 10వ తరగతి పూర్తి చేసిన సహస్ర ఎస్ ఎస్ సి 2025 ఫలితాలలో 600 మార్కులకు 576 మార్కులు సాధించి బాన్స్వాడ డివిజన్ టాపర్ గా నిలిచినందుకు ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస రెడ్డి సహస్రను శుక్రవారం ను ఘనంగా సన్మానించారు. బాన్సువాడ డివిజన్ టాపర్ నిలవడం వాసవి స్కూల్‌కు సహస్ర తల్లిదండ్రులు కు గర్వకారణం అని ఎమ్మెల్యే శ్రీనివాస రెడ్డి సహస్ర ను అభినందించారు. సహస్ర విజయాన్ని హర్షిస్తు వాసవీ హైస్కూల్ యాజమాన్యం సహస్ర కు 11000/- బహుమతి ప్రకటించారు. ఈ కార్యక్రమములో పాఠశాల స్కూల్ యజమాన్యం మోటమర్రి నాగరాజు, రామకృష్ణ వాసవి స్కూల్ కరస్పాండెంట్ పి. విజయ్ కుమార్ ,ప్రిన్సిపాల్ బి. లక్ష్మీ శ్వేత ఉపాధ్యాయులు జలీల్, శ్రీనివాస్ నాగరాజు సహస్ర తల్లి తండ్రులు నరసింహులు రేఖ తోపాటు తదితరులు, పాల్గొన్నారు.

## సత్తా చాటిన షైన్ హై స్కూల్ విద్యార్థులు

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్







రాష్ట్ర విద్యాశాఖ బుధవారం వెల్లడిం చిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో మండల పరిధిలోని రావినూతల గ్రామం లోని షైన్ హై స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మండలంలోని ప్రథమ, తృతీయ స్థానాలు సాధించినట్లు స్కూల్ కరస్పాండెంట్ అన్సార్ పాషా తెలిపారు. సాయి హర్షిని 568/ 600 మండల ప్రథమ స్థానం, ప్రణిత, సుష్మ లు 551 /600 మార్కులతో మండల తృతీయ స్థానం సాధించారని తెలిపారు. మండలంలో వరుసగా నాలుగోసారి మండల ప్రథమ స్థానం సాధించా మని, పరీక్ష రాసిన విద్యార్థులలో 98 శాతం ఉత్తీర్ణత సాధించామని, ఎనిమిది మంది విద్యార్థులు 500 మార్కులు పైగా సాధించారని, అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు, స్కూల్ ఉపాధ్యాయులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

బాన్సువాడ డివిజన్ పరిధిలోని బిచ్కుంద మండల్ అజ్జల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు కీర్తిశేషులు దామరంచ ఇగ్బాల్ కుమారునీ వివాహ వేడుకల్లో శుక్రవారం పాల్గొన్న మాజీ శాసనసభ్యులు, బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఏనుగు రవీందర్ రెడ్డి. ఆయన వెంట బాన్సువాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు,శ్రేయోభిలాషులు,పాల్గొన్నారు.

## పుట్టు పంచలు కార్యక్రమంలో పాల్గొన్న 1998-1999 టెన్త్ బ్యాచ్ మిత్రులు



టైమ్స్ ఆఫ్ వార్త -గాంధారి

గాంధారి మండల కేంద్రంలో శుక్రవారం వడ్ల మురళి కూతుర్ల పుట్టు పంచలు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా 1998-1999 టెన్త్ బ్యాచ్ చిన్ననాటి మిత్రులు అందరూ కలిసి ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. మిత్రుడు వడ్ల మురళి కూతుర్ల పుట్టు పంచలు కార్యక్రమంలో చిన్ననాటి మిత్రులు పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు ఈ భీమల్ వార్ శ్రీనివాస్, పత్తి సాయిలు, తాటి దినేష్ కుమార్, పత్తి లక్ష్మీకాంత్, తూర్పు సంతోష్, లక్ష్మణ్ రాథోడ్, సాయిలు యాదవ్, పెద్ద బురిరవి పంకంటి స్వామి, వడ్ల రవి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి బాన్సువాడ పట్టణ అధ్యక్షుడిగా కొనాల గంగారెడ్డి నియామకం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ బిజెపి పట్టణ అధ్యక్షుడిగా పాత బాన్సువాడకు చెందిన కొనాల గంగారెడ్డి నియమితులయ్యారు. ఈ సందర్భంగా తనకు అవకాశం కల్పించిన బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎండల లక్ష్మీనారాయణ, బిజెపి కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన శ్రేయోభిలాషులు, బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, కొనాల గంగారెడ్డికి అభినందన ,శుభాకాంక్షలు, తెలియజేశారు.

## సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్స్ వాడ నియోజక వర్గంలో తెలంగాణ అగ్రో ఇండస్ట్రీస్ ఛైర్మెన్ కాసుల బాల్ రాజ్ ఆధ్వర్యంలో శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర క్యాబినెట్ జనఘననతో పాటు కులఘనన సైతం చేయాలని ఆమోదం తెలిపిన నేపథ్యంలోఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ,రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ లో తీర్మానం చేసి కేంద్రానికి పంపిణీ విషయం తెలిసింది .ఈ పరిణామాలు పరిగణలోకి తీస్కొని పెద్దఎత్తున సంబరాలు చెప్పటారు. లోక్ సభ ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కి,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేసారు. ఈ కార్యక్రమములో మాజీ జెడ్పి కో ఆప్షన్ సభ్యులు అలీ బిన్ అబ్దుల్లా జిల్లా, మైనారిటీ అధ్యక్షులు ఖలేక్ , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అసద్ బిన్ మోసీన్ ,మాజీ ఎంపీపీ పవన్ , జిల్లా యువజన అధ్యక్షులు మధు సుధన్ రెడ్డి ,మైనారిటీ పట్టణ అధ్యక్షులు అఫ్రోజ్ ,నియోజక వర్గ యువజన అధ్యక్షులు మన్సూర్ ,అజీమ్,రాయిస్ ,మన్నన్ ,గౌస్ , షాహబ్ ,హన్మాండ్లు, రమేష్ , శ్రీనివాస్ , నగేష్, అహ్మద్ , ఖాసీం తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు

## బాన్సువాడ ఇన్చార్జ్ ఎంపీడీవో గా ముజాహిద్



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ ఇంచార్జ్ ఎంపీడీవో గా శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎంపీడీవో గా పనిచేసిన బషీరుద్దీన్ పదవి విరమణ పొందారు. దీంతో కార్యాలయంలో సూపరిండగా విధులు నిర్వహిస్తున్న ముజాహిద్ కు అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

## పిఎసిసిఎస్ డైరెక్టర్ గొబ్బురు రాణి- జనార్దన్ రెడ్డి, 24వ వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:



బాన్సువాడ మండలం బోర్ల గ్రామ కాంగ్రెస్ సొసైటీ డైరెక్టర్ గొబ్బురు రాణి జనార్దన్ రెడ్డి ఎన్నో పుణ్యక్షేత్రాలు దర్శించుకుని ఈ పుణ్య దంపతులకు అష్టై శ్వర్యాలు ఆయురారోగ్య భోగ్యాలతో నిండు నూరేళ్లు వీరి జిల్లాలోని ఆ దేవుని కోరు కుంటు న్నాను. ఆ దేవుడు తన ఆశీస్సులను ఈ పుణ్య దంపతులపై ఎల్లవేళలా కరుణించి కాపాడాలని మనస్ఫూర్తిగా ఆశీస్సులు మాపై ఉంచగలరని కోరుకుంటున్నాను, బోర్లన్ గ్రామ ప్రజల పట్ల ప్రత్యేక పూజలు నిర్వహించి వారి ఆయురా రోగ్యాలు పాడిపంటలు సమృద్ధిగా కలిగించాలని ఈ పుణ్య దంపతులు శ్రీ ఆదిభేశ్వర దేవాలయ పుణ్యక్షేత్రానికి తమ మనస్ఫూర్తిగా కోరుకోవడం జరిగింది.

TIMES OF VARTHA (03-04-2025)MAD_times of varha main (13-2).qxd 5/3/2025 5:54 AM Page 7

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శనివారం,
03-05-2025


# ప్లాస్టిక్ ఇస్తారకులు తిని గోవు మృతి

- గతంలోనూ ఇలాంటి సంఘటన చోటు చేసుకుంది
- మూగజీవాల పట్ల దృష్టి సారించాలి

టైమ్స్ ఆఫ్ వార్త-గాంధారి



గాంధారి మండలంలోని నేరల్ తాండాలో శుక్రవారం ఈ ఘటన చోటు చేసుకుంది. వివరలోకి వెళ్ళితే.. ప్లాస్టిక్ ఇస్తరా కులు తిని ఒక ఆవు మృతి చెందడం జరిగిందని గ్రామస్తులు తెలిపారు. గ్రామస్తులు పలు శుభకార్యాలలో వాడిన ప్లాస్టిక్‌ను రోడ్ల పక్కన పడేయడం వల్ల మూగజీవాలు ప్రాణాలు కోల్పో యే ప్రమాదం ఉంది. అంతేకాకుండా ఈ ఘటన ఇంతకు ముందు కూడా చోటుచేసుకుంది అయినా అధికారు లు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరి స్తున్నారు. ప్రజలు డంపింగ్ యార్డ్‌లో వ్యర్థాలు వేయకపోవడానికి అధికారులు పట్టించు కోక పోవడమే కారణమని గ్రామస్తులు చేస్తున్న విమర్శలు వేలు వెత్తుతున్నాయి. కనీసం ఇప్పటికైనా సంబంధిత అధికా రులు



స్పందించి, ప్లాస్టిక్ వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ వేయ కుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతు న్నారు. హనుమాన్ మందిరానికి విరాళంగా ఇచ్చిన రూ. 50,000 విలువైన ఆవు మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుము కున్నాయి .ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదే. ప్లాస్టిక్ వినియోగంపై నియంత్రణ విధించడంతో పాటు, ప్రజల్లో అవగాహన కల్పించలని కోరుతున్నారు. మూగ జీవాల ప్రాణాలను కాపాడటానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి ప్రజలు కోరుతున్నారు.

# ఎస్సీ,ఎస్టి అట్రాసిటీ కేసులపై సత్వర విచారణ చేపట్టాలి

**భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి.**

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి



యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా నమోదైన ఎస్సీ ఎస్టీ అట్రస్టీ కేసులలో సంబంధిత పోలీస్ అధికారులు కోట్లలో షార్ట్ షీట్లు దాఖలు చేసి చట్టపరచర్యులు తీసుకోవాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించబడింది. జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో రాచకొండ అదనపు డీసీపీ లక్ష్మీనారాయణ జిల్లా కలెక్టర్ హనుమంతరావులు పాల్గొన్నారు. ఏప్రిల్ 24 నుండి మార్చి 25 వరకు అట్రాసిటీ కేసుల పరిష్కారం గురించి కమిటీ సభ్యులు కమిటీ సమావేశంలో అధికారులతో చర్చించారు. జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ జిల్లాలో అట్రాసిటీ కేసుల పరిష్కారానికి జిల్లా యంత్రాంగం కృషి చేయాలని కోరారు.భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ... కమిటీ పటిష్టంగా ఉండటం అభినందించారు. అట్రాసిటీ కేసులలో నిరూపణ లేని కేసులపై కూడా స్పందించడం కమిటీ పనితీరుకు నిదర్శనం అన్నారు. పాలనపరంగా ఎన్ని ఇబ్బందులు ఉన్న అట్రాసిటీ కేసుల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ...జిల్లాలో ప్రతినెల అన్ని మండలాల్లో సివిల్ రైట్స్ డే జరపాలని జిల్లా అధికారులందరికీ ఆదేశాలు జారీ చేశామన్నారు. జిల్లాలో చార్జి సీటు స్పీడ్ అప్ గా ఉందని, జిల్లాల్లో విద్యా వ్యవస్థ మెరుగుపడాలని, పేద విద్యార్థులకు సిఎస్ఆర్ ఫండ్స్ నుండి సహాయం అందించేందుకు శాసనసభ్యుల సహకారం తీసుకుంటామని కలెక్టర్ వివరించారు. ఈ సమీక్ష సమావేశంలో భువనగిరి, చౌటుప్పల్, యాదగిరిగుట్ట ఏసీపీలు, కమిటీ సభ్యులు బి. సుదర్శన్, ఎస్ శివలింగం, కే నర్సింగరావు బి తిరుమలేష్ బి రాజన్ నాయక్, జిల్లా అధికారులు ఎస్సీ అభివృద్ధి అధికారి వసంత కుమారి నాగిరెడ్డి ఈ డి ఎస్ సి కార్పొరేషన్ శ్యాంసుందర్ గ్రౌండ్ వాటర్ అధికారి జ్యోతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత్ నగర్ బస్టాండ్ దగ్గర మ్యాన్ హెూల్ సమస్యను త్వరగా పరిష్కరించండి..

- జీహెచ్ఎంసి అధికారులు జర చూడండి సార్లు..
- కూకట్ పల్లి డిపో ఎస్ ఏం షేక్ అజీమ్...

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి




కూకట్ పల్లి ఆర్టీసీ డివిజన్ లోని ప్రశాంత్ నగర్ బస్టాండ్ ఆవరణలో బస్సులు లోనికి వెళ్లే మార్గంలో మ్యాన్ హెూల్ మూత పగిలి పోయి, నిరూపయోగం ఉండి, దానిని ఊరికే అలా గాలికివదిలివేశారు. బస్టాండ్ లోనికి వెళ్లే మార్గంలోనే మ్యాన్ హెూల్ మూత పగిలిపోయి ఉండడం,మూల మలుపు తీసుకోవడం లోచాలా కష్టంగా ఉందని డ్రైవర్లు అసహనం వ్యక్తం చేస్తున్నారు ఆర్టీసీ బస్సులు లోనికి వెళ్ళాలి అంటే ఆర్టీసీ డ్రైవర్లు తీవ్రంగా ఇబ్బంది పడుతు న్నారు. దీనివలన ద్విచక్ర వాహన దారులు సైతం అదుపు తప్పి తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు. నిత్యం రద్దీగా ఉండే ఈ ప్రాంతం లో ఇలా జరగడం, ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు పక్కనే వైజంక్షన్ సర్కిల్, ట్రాఫిక్ సమస్య అధికంగా ఉండే ప్రాంతం, అందువల్ల ప్రమాదాలు తరచూ జరుతున్నాయి జీహెచ్ఎంసి అధికారుల కు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోలేదని, , కూకట్ పల్లి డిపో ఎస్ ఏం షేక్ అజీమ్ తన మాటల్లో తెలియజేసారు. అధికారులు వెంటనే స్పందించి సమస్య ను పరిష్కరించాలని డిపో స్టేషన్ మేనేజర్ షేక్ అజీమ్, ఆర్టీసీ సిబ్బంది స్థానికులు, కోరుచున్నారు..

# బాలానగర్ డివిజన్ పోలింగ్ బూత్ అధ్యక్షులు రాజ్ కుమార్ అకాల మరణం

**నివాళులు అర్పించిన వడ్డేపల్లి రాజేశ్వర్ రావు..**

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



భారతీయ జనతా పార్టీ బాలానగర్ డివిజన్ పోలింగ్ బూత్ అధ్యక్షులు రాజ్ కుమార్, గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ నిన్న తుది శ్వాస విడిచారు, స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, రాజ్ కుమార్ స్వగృహానికి విచ్చేసి వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు, అనంతరం వారి మృతి పట్ల సంతాపం తెలియజేస్తూ కుటుంబ సభ్యులను పరామర్శించి తదుపరి కార్యక్రమాల కోసం ఆర్థిక సహాయాన్ని అందించారు, అందరిని తన చిరునవ్వుతో పలకరించే రాజ్ కుమార్ ముక్కు సూటిగా మాట్లాడుతూ,మన మధ్య లేడు అనే విషయం చాలా బాధ కలిగిస్తుందని, ఈ విషయాన్ని నమ్మలేకపోతున్నాను అని చింతిస్తూ, అధైర్య పడవద్దు అని కుటుంబానికి అండగా నేనున్నానని రాజేశ్వరరావు భరోసా ఇచ్చారు.

# ఘనంగా జెఎన్‌టియూ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ మేనేజ్‌మెంట్ -వార్షికోత్సవం వృద్ధి 2025

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి




జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం హైదరాబాద్ (జెఎన్టీయూహెచ్)కు చెందిన యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ మేనేజ్‌మెంట్, వార్షిక మేనేజ్‌మెంట్ ఫెస్ట్ వృద్ధి 2025 ను విశ్వ విద్యాలయం పరిధిలోని యూజీసీ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జెఎన్ టి యూహెచ్ వీసీ ప్రొఫెసర్ టి. కిషన్ కుమార్ రెడ్డి, ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఫెస్ట్‌లో జెఎన్‌టియూహెచ్, ఉస్మానియా విశ్వవిద్యాలయానికి చెందిన అనేక కళాశాలల విద్యార్థులు అధికారిక (ఫార్మల్) అనధికారిక (ఇన్ఫర్మల్) కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొ న్నారు. ఈ కార్యక్రమానికి పరిశ్రమల నుంచి ప్రముఖులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వీరిలో డా. పి. రత్నాకర్, ప్రెసిడెంట్ - హెల్త్‌కేర్, ఇన్నోమైండ్స్ ఇంక్, డా. త్రివిక్రమ్, ప్రతినిధి డెలాయిట్, ప్రముఖ మహిళా పారిశ్రామికవేత్త కవితా రాజేష్ ఉన్నారు. వారు తమ అను భవాలను విద్యార్థులతో పంచుకొని, ప్రస్తుత మార్కెట్ ధోరణులు, పరిశ్రమలోని అవకాశాలు, లీడర్‌షిప్ నైపుణ్యాలపై విలువైన సూచనలు అందించారు. కాలేజీ ప్రిన్సిపాల్ డా. సింధు, సంతోష్ కుమారి, కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వృద్ధి 2025 విద్యార్థులకు పరిశ్రమ నిపుణులతో ప్రత్యక్ష పరస్పర చర్య కోసం మేలైన వేదికగా నిలిచి, వారి మేనేజ్‌మెంట్ నైపుణ్యాలను అభివృద్ధి పరచడంలో విశేష పాత్ర పోషించింది.

# ధాన్యం కొనుగోలు కేంద్రం వేగవంతం చేయాలి

**జిల్లా మానిటరింగ్ అధికారి సురేష్**

టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూర్



బిక్కనూర్ మండలం పెద్ద మల్లారెడ్డి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వేగవంతం చేయాలని జిల్లా మానిటరింగ్ అధికారి సురేష్ సూచించారు. అనంతరం కొనుగోలు కేంద్రం వద్ద రికార్డ్, టెంట్ మరియు వాటర్ పరిశీలించిన సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే వెంటనే ల్యాబ్ ఎంట్రీపూర్తి చేయవలసిందిగా సెంటర్ ఇంచార్జ్ సూచనలు ఇవ్వడం జరిగింది. ఇప్పటి వరకు రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను పూర్తి చేయాలని సూచించారు. ఆయన వెంట సొసైటీ సిఈఓ మోహన్ గౌడ్ , సిబ్బందిఉన్నారు.

# ఎస్.ఎస్.సి ఫలితాల్లో సత్త చాటిన ఇండియా మిషన్ హై స్కూల్ విద్యార్థులు

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి



యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని ఇండియా మిషన్ హై స్కూల్ విద్యార్థులు ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన ఎస్ఎస్‌సి ఫలితాల్లో ఇండియా మిషన్ ఉన్నత పాఠశాల కు చెందిన విద్యార్థినీ విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించి సత్తా చాటారని ఇండియా మిషన్ పాఠశాల కరస్పాండెంట్ రేవ ఎస్.జూడ శుక్రవారం తెలిపారు. పాఠశాల టాపర్‌గా తమ పాఠశాల విద్యార్థిని గొర్ల వర్షశ్రీ ఎస్ఎస్సి ఫలితాలలో 600 మార్కులకు గాను 564 మరొకరు సాధించి యాదాద్రి జిల్లాలోని సత్తా చాటిందనని పర్షల్ ప్రిన్సిపాల్ తెలిపారు. అదేవిధంగా కుక్కదువ్వ వైష్ణవి 552/ 600, మర్రి మధుప్రియ 528/600 మార్కులు సాధించారన్నారు. తమ ఉన్నత పాఠశాలకు చెందిన 27 మంది ఎస్ఎస్సి విద్యార్థిని విద్యార్థులు పరీక్షలు రాయగా 6మంది విద్యార్థులు 500మార్కులకు పైగా, 14మంది విద్యార్థులు 400పైగా, 7మంది విద్యార్థులు 300పైగా మార్కులు సాధించి తమ పాఠశాల అవనిత్యాన్ని చాటారని జూడ వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల యాజమాన్యం శాలువాతో వారిని సత్కరించి అభినందించడం జరిగిందని పాఠశాల కరస్పాండెంట్ రేవా ఎస్ జూడా తెలిపారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ జూడా మాట్లాడుతూ పాఠశాల స్థాపించి 35 సంవత్సరాల నుండి విద్యాసంస్థలో విద్యా అభ్యసిస్తున్న విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను సుశిక్షితులైన అధ్యాపక బృందంతో పాటలు చెప్తూ వారిని ఉన్నత స్థాయికి తీసుకెళ్లిన ఘనత మా ఇండియా మిషన్ ఉన్నత పాఠశాలకు దక్కుతుందని తెలిపారు. మీ పిల్లల భవిష్యత్తు క్రమశిక్షణతో కూడిన విద్యను అందించడానికి పాఠశాల అధ్యాపక బృందం సిద్ధంగా ఉందని,అతి తక్కువ ఫీజుతో నాణ్యమైన విద్యను అందిస్తున్న పట్టణంలో ఏకైక పాఠశాల ఇండియా మిషన్ హైస్కూల్ అని వివరించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థి విద్యార్థులకు ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ జార్జ్ జోసఫ్, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులున్నారు..

# టిజిఐఐసి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డికి శుభాకాంక్షలు..

**తెలిపిన జెఎన్ టి యూ స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోరం నాయకులు శరత్ కుమార్, జవ్వాజి దిలీప్...**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



హైదరాబాద్ బషీర్ భాగ్ లోని తెలంగాణా రాష్ట్ర ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ కార్యాలయంలో టి జిఐఐసి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డిని జె ఎన్ టి యూ హెచ్ విశ్వ విద్యాలయ పరిశోధక విద్యార్థులు, స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోరం నాయకులు శరత్ కుమార్, జవ్వాజి దిలీప్, భరత్ లు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ జెఎన్ టి యూ హెచ్ విశ్వ విద్యాలయం లో రాష్ట్రంలో అధిక ప్రావీణ్యం ఉన్న విద్యార్థులు చదువుతారు కదా మరి అందుకు తగ్గట్లుగా ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నయా అని ఆరా తీశారు. కోర్ కంపెనీల నుండి ఉద్యోగ అవకాశాలు వచ్చేలా ప్రయత్నం చేస్తానని సైతం అన్నారు. రానున్న విద్యా సంవత్సరం ప్రారంభంలో విశ్వ విద్యాలయ అధికారులతో సైతం మాట్లాడి, కోర్ కంపెనీల యాజమాన్యాలు, హెచ్ ఆర్ లతో విశ్వ విద్యాలయ ప్రాంగణంలోనే సమావేశం నిర్వహించి విద్యార్థుల నైపుణ్యం, ప్రావీణ్యం కి తగిన కోర్ ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తానని అన్నారు. జెఎన్ టియూ హెచ్ విద్యార్థుల పక్షాన స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోరం తరపున నిర్మలా జగ్గారెడ్డి కి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# వరంగల్‌లోని శ్రీ భద్రకాళి భద్రేశ్వర స్వామి వార్షిక కల్యాణ బ్రహ్మోత్సవాలు

**ప్రత్యేక పూజలు చేసిన ఇంచార్జి బండి రమేష్ దంపతులు..**

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



వరంగల్ లోని శ్రీ భద్రకాళి భద్రేశ్వర స్వామి వారి వార్షిక కళ్యాణ బ్రహ్మోత్స వాలు శుక్రవారం భక్తజన సందోహం మధ్య అత్యంత వైభవోపేతంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ముఖ్యఅతిథిగా సతి సమేతంగా హాజర య్యారు. ఆలయ పూజారులు బండి రమేష్ దంపతులకు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. రమేష్ దంపతులతో ప్రత్యేక పూజలు నిర్వహింపచేశారు. బండి రమేష్ మాట్లాడుతూ స్వామి వారి కళ్యాణ బ్రహ్మోత్సవాల్లో పాల్గొనటం అదృష్టంగా భావి స్తున్నానని దేవేరుల ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరుకుంటు న్నానని అన్నారు. నిర్వాహకులు భక్తులకు అన్నసంతర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



## ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు సన్మానం

- ఇల్లంద ఉన్నత పాఠశాల విద్యార్థి 540 మార్కులతో మండల టాఫర్
- ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుంది
- విద్యార్థులకు సన్మానం చేసిన ఇల్లంద వజ్రోత్సవ కమిటీ

వర్ధన్నపేట,02మే,టైమ్స్ ఆఫ్ వార్త:



ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్యా అందుతుంది. అందుకు నిదర్శనం ఇల్లంద ప్రభుత్వ పాఠశాల విద్యార్థులేనని పాఠశాల వజ్రోత్సవ కమిటీ అధ్యక్షుడు, సామాజిక కార్యకర్త మోడెం కుమారస్వామి అన్నారు. శుక్రవారం వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదివి, ఉన్నత ఫలితాలు సాధించిన విద్యార్థులకు పాఠశాల వజ్రోత్సవ కమిటీ సభ్యులు శాలువాలతో సన్మానించి, అభినందనలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...ప్రభుత్వ బడి పిల్లలు ప్రగతి గల పిడుగులు అనే నినాదాన్ని నిజం చేస్తూ 2024-25 విద్యా సంవత్సరం పదవ తరగతి వార్షిక పరీక్షలలో మండలంలోనె ప్రథమ స్థానంను ఇల్లంద ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని ధోర్ణం వర్షిక (540/600) మార్కులతో మండలంలోని జిల్లా పరిషత్ పాఠశాలల్లో మొదటి స్థానం సాధించిందని అన్నారు. అలాగే ఇల్లంద గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో పదవ తరగతి లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినీ, విద్యార్థులు దోర్నం వర్షిక 540, గూడెల్లి నందిని 503, వేల్పుల చైతన్య 501, తుమ్మ మనశ్రీ 493, తుల్ల శక్తిశ్వర్490 మార్కులను సాధించారు. అందుకు ఇల్లంద సర్కారు బడి వజ్రోత్సవ కమిటీ ఆధ్వర్యంలో పై విద్యార్థినీ, విద్యార్థులను, వారి తల్లిదండ్రులను, పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం రాగిరి కృష్ణ లను ఘనంగా సన్మానించి, అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వజ్రోత్సవ కమిటీ వారు ఇల్లంద గ్రామంలోని ప్రతి ఒక్కరు వారి పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చదివించి పాఠశాలను బలోపేతం చేయడంలో భాగస్తులు కావాలని కోరారు. రానున్న విద్యా సంవత్సరంలో ఇంతకు మించిన ఉత్తమ ఫలితాలను సాధించగలరని ఆశిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి రామారావు, వజ్రోత్సవ కమిటీ అధ్యక్షులు మోడెం కుమారస్వామి, బాధ్యులు రాయపురపు కుమారస్వామి, పెంచకాల కుమారస్వామి, గుంటి కుమారస్వామి, పెద్దగోని కవిరాజు, శ్రీపాది నాగరాజు, జోగుల సంపత్, సట్ల చంద్రమౌళి, పెండోట మహంత్, బోళ్ళ అజయ్, ఈద అభినవ్ తదితరులు పాల్గొన్నారు.

## అమరావతికి సహకరిస్తాం

మొదటి పేజీ తరువాయి)..

రాజధాని అమరావతి. ఇప్పుడు ఏపీ రాజధాని పేరు కూడా అమరావతే. స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణానికి ఇది శుభ సంకేతం. ఏపీని ఆధునిక ప్రదేశ్, అధునాతన ప్రదేశ్‌గా మార్చే శక్తి అమరావతి. అమరావతి ఒక నగరం కాదు.. ఒక శక్తి. యువత కలలు సాకారమయ్యే రాజధానిగా ఈ నగరం ఎదుగు తుంది. ఐటీ, ఏఐ సహా అన్ని రంగాలకూ అమరావతి గమ్య స్థానంగా మారు తుంది. హరితశక్తి, స్వచ్ఛపరిశ్రమలు, విద్య, వైద్య కేంద్రంగా అమరావతి మారు తుంది. అమరావతిలో మౌలికవసతుల కల్పనకు కేంద్ర సహకరిస్తుంది" అని చెప్పారు.

కనెక్టివిటీకి కొత్త అధ్యాయం.. : ఏపీలో కనెక్టివిటీకి కొత్త అధ్యాయం మొదలవుతుంది. రైల్వే ప్రాజెక్టులతో ఒక జిల్లా నుంచి మరో జిల్లాకు, మరో రాష్ట్రానికి అనుసంధానం పెరుగుతుంది. ఈ అనుసంధానం తీర్థయాత్రలకు పర్యాటకాభివృద్ధికి ఉపయోగపడుతుంది. ఒకప్పుడు తెలుగు రాష్ట్రాలకు రైల్వే బడ్జెట్ రూ.900 కోట్ల లోపే ఉండేది. ఇప్పుడు కేవలం ఏపీకే రూ.9వేల కోట్ల రైల్వే నిధులు ఇచ్చాం. ఏపీకి గతం కంటే పది రెట్లు అధికంగా నిధులు కేటాయించాం. గత పదేండ్లలో ఏపీలో 750 రైల్వే బ్రిడ్జ్‌లు, అండర్‌పాస్‌లు నిర్మించాం. వందేభారత్, అమృత్ భారత్ రైళ్లు కేటాయించాం. ఏపీలో 70కి పైగా రైల్వే స్టేషన్లను అమృత్ భారత్ ప్రాజెక్టు కింద అభివృద్ధి చేస్తున్నాం. మౌలిక వసతుల కల్పనతో ఆర్థిక వ్యవస్థ బలోపేతమవుతుంది. సిమెంట్, స్టీల్, రవాణా రంగాలు అభివృద్ధి చెందుతాయి. ఈ ప్రాజెక్టుల వల్ల వేల మంది యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి. రైతు వికాసానికి కేంద్రం ప్రత్యేకంగా కృషిచేస్తోంది. రైతులకు పథకాలు, పరిహారం కింద రూ.17వేల కోట్లు సాయం చేశాం. పోలవరం త్వరగా పూర్తి చేసేందుకు కలిసి పనిచేస్తాం. ప్రతి ఎకరానికీ నీరు ఇచ్చేందుకు కృషిచేస్తాం" అని చెప్పారు."వికసిత్ భారత్ నిర్మాణం కావాలంటే మహిళలు, కార్మికులు అభివద్ధి చెందాలి. దుర్గామాత లాగా భారత రక్షణ రంగానికి శక్తినిస్తుంది. శ్రీహరికోట నుంచి ప్రయోగించే ప్రతి రాకెట్ కోట్లాది భారతీయులకు గర్వకారణం. భారత శక్తి అంటే కేవలం మన ఆయుధాలే కాదు.. మన ఐక్యత కూడా. విశాఖలో యునిటీమాల్ అభివృద్ధి చేస్తున్నాం" అని మోడీ తెలిపారు.

విశాఖలో యోగా డేకు హాజరవుతా : "విశాఖలో జూన్ 21న జరగనున్న యోగా డేలో పాల్గొంటాను. నన్ను ఆహ్వానించినందుకు ప్రభుత్వానికి థ్యాంక్స్. మన యోగాకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు ఉంది.

# చేనేత రంగ కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ ప్రథమ లక్ష్యం

- తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రికి రైతులు.. చేనేత కార్మికులు రెండు కండ్లు
- వారికి బాసటగా నిలవడమే ప్రభుత్వ బాధ్యత
- చేనేత కార్మికుల సంక్షేమానికి 1000 కోట్ల నిధులు కేటాయించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే
- ప్రభుత్వం ప్రకటించిన పథకాలని అమలు చేసే దిశగా ముందడుగు
- రైతులకు రుణమాఫీ మంజూరు చేసిన తరహాలోనే చేనేత రుణమాఫీకి నిధులు విడుదలకు ఆదేశాలు జారీ చేశాం
- ఇక్కత్ చేనేత అవగాహన సదస్సులో రాష్ట్ర జౌళి, సహకార శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు వెల్లడి

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి





తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రైతులు, చేనేత కార్మికుల రెండు కండ్ల లాంటి వారిని వారికి ఎల్లవేళలా బాసటగా ఉంటుందని చేనేత జౌళి సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు తెలిపారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలోని చేనేత కార్మికుల సంక్షేమం కోసం తమ కాంగ్రెస్ ప్రభుత్వం 1000 కోట్ల నిధులను ప్రభుత్వం ఏర్పడి 16 నెలల్లో కేటాయించిన ఘనత తమదేనని, రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వెల్లడించారు. యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన ఇక్కత్ చేనేత అవగాహన సదస్సులో ఆయనతో పాటు భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి శైలజ రామయ్యలు ముఖ్యఅతి దులుగా పాల్గొని ప్రసంగించారు. ఎన్నికల సందర్భంగా రైతుల రుణమాఫీ చేసేందుకు ప్రభుత్వం ఇచ్చిన హామీ కనుగుణంగా 33 కోటి రూపాయల రుణమాఫీ చేశామని, అదేవిధంగా చేనేత రుణమాఫీకి కావలసిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయనున్నదని మంత్రి తుమ్మల నాగేశ్వరావు వివరించారు. చేనేత రంగాలను ప్రోత్సహించేందుకు తెలంగాణ ప్రభుత్వం 290 కోట్ల పొదుపు సంఘాల ద్వారా రుణాలను మంజూరు చేసేందుకు విడుదల చేశామని మంత్రి వివరించారు. గత ప్రభుత్వం అడ్డగోలు చేసిన అప్పులకు తమ ప్రభుత్వా వడ్డీ కట్టే పరిస్థితి ఏర్పడిందని అయినప్పటికీ, ప్రభుత్వం ప్రకటించిన ఏపథకాలకు ఇబ్బంది కలగకుండా నిధులు మంజూరు చేస్తూ అన్ని పథకాలను అమలు చేసే దిశగా ముందుండి, ప్రభుత్వాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తుందని ఆయన తెలిపారు. చేనేత పరిశ్రమలలో నెలకొన్న సంక్షేమం సమస్యలను తొలగించే దిశగా అడుగులు వేస్తున్నామనీ ఆయన తెలిపారు. అంతర్జాతీయ ఖ్యాతి పొందిన భూధాన్ పోచంపల్లి చేనేత పరిశ్రమ కు కేంద్ర బిందువుగా మార్చే దిశగా కృషి చేయనున్నదని దానికి అనుగుణంగా చేనేత ప్రణాలికలను రూపొందించిందని మంత్రి వివరించారు. చేనేత కార్మికులకు బాసటగా నిలవడమే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పోచంపల్లి కేంద్రంలో కోపరేటివ్ అర్బన్ బ్యాంక్‌ను రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వర రావుతో పాటు, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేవలం 1000 మంది ఖాతాలతో 6.50 లక్షలతో గతంలో ప్రారంభించిన సహకార బ్యాంక్ రూ.400 కోట్లతో ఖాతాలతో అభివృద్ధి చెందిందటం అభినందనీయమన్నారు. నిర్వాహకులలో చిత్తశుద్ధి ఉంటే ప్రతిదీ సాధ్యమని వెల్లడించారు. చేనేత వస్త్రాలలో డూప్లికేట్ వస్త్రాలు మార్కెట్లో రాకుండా కఠినమైన చర్యలు తీసుకొని ఉన్నామని వార్తలు తెలిపారు. పోచంపల్లిలో ఉత్పత్తి అయ్యే వస్త్రాలు విద్యాశాఖ, మహిళ శిశు సంక్షేమ శాఖల ద్వారా విద్యార్థులకు కావలసిన యూనిఫాంల మెటీరియల్ను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. భూదాన్ పోచంపల్లి యోనిస్కో వారిచే హెరిటేజ్ గ్రామంగా గుర్తింపు పొందడం అభినందనీయమన్నారు. చేనేత సంఘాలని ఐక్యమత్యంతో ఉంటూ, కొండా లక్ష్మణ్ బాపూజీ పేరిట నెలకొని ఉన్న అవార్డ్స్ లను కొనసాగిస్తారని భువనగిరి ఎమ్మెల్యే కుమ్మం అనిల్ కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర చేనేత జోలి శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్య మాట్లాడుతూ ప్రభుత్వం పొదుపు పథకాలని చేనేత కార్మికుల కోసం అమ్మలోపు చేస్తామన్నారు. ప్రతి చేనేత కార్మికుడికి 18000 అనుబంధ కార్మికుడికి 6000 వారి వారి ఖాతాలో జమ చేస్తామని హామీ ఇచ్చారు. వారి ఉత్పత్తులను మార్కెటింగ్ చేసేందుకు షో రూమ్లను ఏర్పాటు చేస్తామన్నారు. టెక్స్టైల్ డిప్లమా కోర్సులలో విద్యార్థులు అభ్యసిస్తున్నారని, వృద్ధులైన చేనేత కార్మికులకు ఐదు లక్షల బీమా ను వర్తింపజేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో భువనగిరి ఆర్డీవో శేఖర్ రెడ్డి, రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు మురళి మదన్ గోపాలస్వామి, చేనేత రాష్ట్ర నాయకులు తడక వెంకటేశ్వర్లు, భువనగిరి ఏఎంసీ చైర్మన్ రేఖ బాబురావు, పట్టణ శాఖ అధ్యక్షులు భారత లవకుమార్, మండల శాఖ అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్, అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్, మాజీ ఆప్కో డైరెక్టర్ గర్దాసు బాలయ్య, చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు అంకం పాండు, మాజీ అధ్యక్షురాలు మెరుగు శశికళ, చేనేత జిల్లా సహాయ సంచాలకులు శ్రీనివాస, వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సమైక్యంగా ఉగ్రదాడికి జవాబు

మొదటి పేజీ తరువాయి)..

సాయంత్రం 4 గంటలకు ప్రారంభమైన ఈ భేటీ సుమారు రెండు గంటల వరకు సాగింది. ఈ భేటీలో పహల్గాం ఉగ్రదాడికి కారణమైన పాకిస్తాన్ బలమైన రిప్లై ఇవ్వడం, ఓబీసీ కులగణన, రిజర్వేషన్లపై ఉన్న 50 శాతం క్యాప్‌ను ఎత్తి వేయాలనే అంశంపై ప్రధానంగా చర్చించారు. ఈ దిశలో పలు తీర్మానాలు చేశారు. టెర్రరిస్టులకు అండగా నిలుస్తున్న పాకిస్తాన్‌పై కేంద్రం ఏ చర్య తీసుకున్నా ..అందుకు కాంగ్రెస్ పార్టీ మద్దతుగా ఉంటుందని సీడబ్ల్యూసీలో తీర్మానం చేశారు. అలాగే తెలంగాణ ప్రభుత్వం విజయవంతంగా చేపట్టిన కుల గణనను కేంద్రం పరిగణనలోకి తీసుకొని దేశ వ్యాప్త కులగణన చేపట్టాలని మరో తీర్మానం చేశారు. వీటితో పాటు రిజర్వేషన్లపై ఉన్న క్యాప్‌ను 50 శాతానికి పరిమితం చేయకుండా, జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు అమలు చేయాలని నిర్ణయించారు.

కులగణనపై ప్రధానచర్చ.. : కుల గణనపై ప్రధానంగా చర్చించినట్లు సీడబ్ల్యూసీ మీటింగ్‌లో పాల్గొన్న నేతలు మీడియాకు తెలిపారు. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర తర్వాత ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు కులగణన జరగాలనే డిమాండ్ ను కేంద్రం ముందు పెట్టారన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూనే.. తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న కులగణన మోడల్‌ను పరిగణనలోకి తీసుకోవాలని తీర్మానం చేసినట్టు చెప్పారు. కేవలం కులగణనపై కేంద్రం ఫోకస్ పెట్టకుండా తెలంగాణ ఫార్మాట్ లో ఆర్థికం, రాజకీయం, సామాజిక, విద్య తదితర అన్ని అంశాలపై సమగ్ర సర్వే చేయాలన్నారు.

## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు..

## రైతు నమోదు ప్రాముఖ్యత పై అధికారుల సమావేశం



వర్ధన్నపేట,02మే,టైమ్స్ ఆఫ్ వార్త:


రైతులకు వ్యవసాయం నూతన విధానాలపై పరిజ్ఞానం, సాంకేతికత, పథకాలపై అవగాహనలపై రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు...రైతు నమోదు ప్రోగ్రాం ప్రాముఖ్యతల గురించి రైతులకు అవగాహన కల్పించేందుకు శుక్రవారం వర్ధన్నపేట రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఏర్పాటు చేసిన సమావేశంలో వరంగల్ జిల్లా వ్యవసాయ అధికారి కె.అనురాధ, వర్ధన్నపేట డివిజన్ వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు (ఏడిఏ) జి.నర్సింగం, డివిజన్ వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ప్రధానంగా రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు, రైతు నమోదు ప్రోగ్రాం ప్రాముఖ్యతపై చర్చను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ ఆల్దాస్ జానయ్య మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామంలో శాస్త్రవేత్తల బృందాలు ఏర్పడి, గ్రామ రైతు వేదికలలో, పంచాయతీ కార్యాలయాలలో తేదీ 05.05.2025 నుండి 14.06.2025 వరకు సమావేశాలు నిర్వహించి, రైతులకు వ్యవసాయ సంబంధిత నూతన పరిజ్ఞానం, సాంకేతికత, పథకాలపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. శాస్త్రవేత్తలు వ్యవసాయ అధికారులు కలసి సమన్వయంతో పని చేయాలని సూచించారు. అలాగే వ్యవసాయ శాఖ డైరెక్టర్ వి.గోపి మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం చేపట్టిన రైతు నమోదు కార్యక్రమం ద్వారా ప్రతి రైతుకు ప్రత్యేక యూనిక్ ఐడీ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ యూనిక్ ఐడి ద్వారా రైతుల సమాచారం ఒకే వేదికపై ఉండి, ప్రభుత్వం అమలు చేసే వివిధ పథకాల లబ్ధి రైతులకు సులభంగా అందనుందని అన్నారు. జిల్లా స్థాయిలో ఈ కార్యక్రమానికి ఇద్దరిని మాస్టర్ ట్రైనర్లుగా గుర్తించి, వారికి తగిన శిక్షణ ఇచ్చినట్లు సమావేశంలో వెల్లడించారు. రైతులు స్వచ్ఛందంగా తమ వివరాలను సమర్పించి, రైతు నమోదు కార్యక్రమంలో తప్పకుండా భాగస్వామ్యం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండలాల వ్యవసాయశాఖ అధికారులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం.. దళారులను నమ్మి మోసపోవద్దు

- రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది
- మార్కెట్ చైర్మెన్ నరుకుడు వెంకటయ్య





వర్ధన్నపేట,02మే,టైమ్స్ ఆఫ్ వార్త:

రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని మార్కెట్ చైర్మెన్ నరుకుడు వెంకటయ్య, మండల అధ్యక్షుడు ఎద్దు సత్యం అన్నారు. శుక్రవారం వర్ధన్నపేట మండలం రామోజీ కుమ్మరిగూడెం తండా గ్రామములో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యాసంగి దాన్యం కొనుగోలు కేంద్రం ను వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ చైర్మెన్ నరుకుడు వెంకటయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి, మద్దతు ధరతో పాటు, సన్నాలకు బోనస్ కూడా పొందాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేయబడిన ఐకెపి కొనుగోలు కేంద్రాల్లో క్వింటాలుకు దొడ్డు రకం ధాన్యానికి రూ.2300, అదేవిధంగా సన్న రకం ధాన్యాన్ని రూ.2320 లకు కొనుగోలు చేయడంతో పాటు సన్నాలకు క్వింటాలుకు రూ.500 బోనస్ కూడా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుంది. కావున రైతులెవ్వరు మధ్యదళారులకు అమ్ముకుని మోసపోవద్దని ఐకెపి కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యం అమ్ముకోవాలని సూచించారు. ఐకెపి కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తేమశాతం 17% ఉండే విధంగా చూడాలని, అలాగే 41 కేజీలతో మాత్రమే రైతుల నుంచి ఐకెపి కొనుగోలుదారులు కాంటాలు నిర్వహించాలని సూచించారు. 41 కేజీల కంటే అధిక తూకం తో కాంటాలు నిర్వహించిన వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతులు ధాన్యం విక్రయించిన అనంతరం వాటిని తడవకుండా చూసుకునే బాధ్యత ఐకెపి కొనుగోలుదారులదేనని అన్నారు. అదేవిధంగా ఖరీదు చేయబడిన ధాన్యాన్ని ఐకెపి కేంద్రాలు ఎప్పటికప్పుడు లిఫ్ట్ చేసి గోదాములకు తరలించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద మౌలిక వసతులు కూడా ఏర్పాటు చేయాలని సూచించారు. రాష్ట్రంలోని 43 లక్షల మంది రైతులకు రూ.22 వేల కోట్ల రూపాయలతో రూ.2 లక్షల రూపాయల వరకు రైతు రుణమాఫీని చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని అన్నారు. రాష్ట్రంలో ఉన్న 90 లక్షల తెల్ల రేషన్ కార్డు కుటుంబాలకు చౌక ధరల దుకాణాల ద్వారా సన్న బియ్యంను పంపిణీ చేయడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వంపై మూడు వేల కోట్ల రూపాయల భారం పడుతుంది. అయినను పేదలకు సన్న బియ్యం పంపిణీ చేయడం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుందని తెలిపారు. ఈ కార్యక్రమములో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పోషాల వెంకన్న గౌడ్, కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ జిల్లా కార్యదర్శి గజ్జెల సద య్య, కట్రియాల దేవస్థానం చైర్మన్ కట్ట వెంకటయ్య, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం, మహిళ మండల నాయకురాలు తీగల సునీత గౌడ్, గ్రామాల పార్టీ అధ్యక్షులు ఉప్పునూతుల రాములు, బండారి సతీష్ గౌడ్, మాజీ సర్పంచ్ భూక్యా మంగ్య, మాజీ సొసైటి డైరెక్టర్ భూక్యా మల్లు నాయక్, నాయకులు భూక్యా శంకర్ నాయక్, భూక్యా చిన్న శంకర్, ఐకెపి నిర్వాహకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999